నమస్తే తెలంగాణ

మెదక్

వాతావరణం
గరిష్ఠం 30^0
కనిష్ఠం 12^0

శుక్రవారం 5, జనవరి 2018 | ntnews.com ntmedak.com | పేజీలు : 16

- ఇజ్రాయెల్‌లో సాగు విధానం పరిశీలనకు అధికారుల బృందం
- రాష్ట్రవ్యాప్తంగా వెయ్యిమంది, జిల్లా నుంచి 29మందికి అవకాశం
- అధ్యయనానికి నెలాఖరులో బయల్దేరనున్న వ్యవసాయాధికారులు
- పాస్‌పోర్టు లేనివారికి వెంటనే ఇప్పించేలా ఏర్పాట్లు
- డ్రిప్, పాలీహౌస్ సాగులో ఇజ్రాయెల్ ముందంజ
- తక్కువ నీటితో అధిక పంటలు పండిస్తున్న ఘనత వారి సొంతం

3

హలోసార్.. చలో ఇజ్రాయెల్



పొదుపే మంత్రం



- యాసంగికి సింగూరు నుంచి సాగునీరు
- సింగూరు కింద 37,500 ఎకరాలు, ఘనపురం ఆనకట్టు కింద 23,125 ఎకరాలకు
- విడుతల వారీగా నీటి విడుదలకు ఏర్పాట్లు
- నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారుల విజ్ఞప్తి
- ఆరుతడి పంటల సాగుమేలని సూచన
- ఘనపురానికి నీటి విడుదల షురూ...

9

రైతుల సంక్షేమమే ధ్యేయంగా సింగూరు ప్రాజెక్టు నుంచి సాగునీరందిస్తున్నది సర్కారు. పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు నుంచి యాసంగికి అందోల్ నియోజకవర్గంలో 37,500 ఎకరాలకు, మెదక్ జిల్లా ఘనపురం ఆయకట్టు కింద 23,125 ఎకరాలకు సాగునీరందించనున్నారు. అందోల్‌కు బుధవారం స్థానిక ఎమ్మెల్యే బాబూమోహన్ నీటిని విడుదల చేయగా గురువారం ఘనపురానికి 0.35 టీఎంసీల నీటిని విడుదల చేశారు అధికారులు. కాగా వారం విడిచి వారం పంట చేతికందే వరకు నీటి విడుదలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 29.9 టీఎంసీల సామర్థ్యం కలిగిన సింగూరు ప్రాజెక్టులో ప్రస్తుతం 15 టీఎంసీల వరకు నీరున్నది. ప్రాజెక్టు నుంచి అందోల్ నియోజకవర్గానికి 2 టీఎంసీలు, ఘనపురం ఆయకట్టుకు 2.4 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుని తమ పంటలను కాపాడుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరుతున్నారు. ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని నీటిపారుదల శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ఈ పద్మారావు కోరారు.

– సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి



కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ పనులు జెట్‌స్పీడ్‌లో సాగుతున్నాయి. సాధ్యమైనంత త్వరగా ఈ లైన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో రెవెన్యూ యంత్రాంగం భూసేకరణ పనిలో నిమగ్నమైంది. ఈ లైన్ కోసం తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో 165 ఎకరాలు అవసరముండగా.. ఇప్పటివరకు 110 ఎకరాలను సేకరించి తగిన పరిహారం అందజేశారు. మిగతా 55 ఎకరాలను సాధ్యమైనంత త్వరగా సేకరించి రైల్వేశాఖకు అప్పగిస్తామని తూప్రాన్ రెవెన్యూ డివిజనల్ అధికారి మధు తెలిపారు. ప్రస్తుతం పట్టాల ఏర్పాటుకు సంబంధించిన భూమి కటింగ్ పనులు, బండరాళ్ల తొలగింపు జరుగుతున్నదని వెల్లడించారు.

– తూప్రాన్, నమస్తేతెలంగాణ

- శరవేగంగా కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వేలైన్ పనులు
- భూనిర్వాసితులతో సమావేశమవుతున్న రెవెన్యూ అధికారులు
- తగిన పరిహారం చెల్లింపు, ముందుకొస్తున్న యజమానులు
- 165 ఎకరాలకు ఇప్పటికే 110 ఎకరాల భూసేకరణ పూర్తి
- మిగతా 55 ఎకరాల సేకరణకు వడివడిగా చర్యలు

16

పనులు ధనాధన్



రైల్వే పనులు జరుగుతున్న భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో, ఇతర అధికారులు

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

పోటీ పరీక్షలకు శిక్షణ

మెదక్, నమస్తే తెలంగాణ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగాలకు టీఎస్‌పీఎస్‌సీ, ఆర్‌ఆర్‌బీ, ఆర్‌ఆర్‌సీ, కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించే పోటీ పరీక్షలు రాసే అర్హత గల వికలాంగ నిరుద్యోగ అభ్యర్థులకు(అంధ, బధిర, శారీరక వికలాంగులు) రాష్ట్ర ప్రభుత్వం ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని జిల్లా మహిళా, శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమధికారి జ్యోతి పద్మ గురువారం విలేకరులకు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు 18–54 సంవత్సరాల వయస్సు కలిగి, వార్షిక ఆదాయం రూ.2లక్షలకు మించకుండా ఉండాలన్నారు. సంబంధిత పోటీ పరీక్షకు కావలసిన అర్హత పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మూడు నెలల కాలవ్యవధికి గాను రూ.15వేలకు మించకుండా, కోచింగ్ ఫీజు రూ.5వేలకు మించకుండా రీడింగ్ మెటీరియల్, ఇతర ఖర్చుల కొరకు చెల్లిచబడుతాయన్నారు. ఆసక్తి కలిగిన ఆయా పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న వికలాంగ నిరుద్యోగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులు ఈనెల 20వ తేది లోగా చేసుకోవాలన్నారు. www.tvcc.telangana.gov.in లేదా www.wdsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారం డౌనలోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులు నేరుగా కాని, పోస్టు ద్వారా గాని ఈనెల 20వ తేది సాయంత్రం 5 గంటలలోపు జిల్లా మహిళా, శిశు సంక్షేమధికారి కార్యాలయంలో సమర్పించాలని జ్యోతిపద్మ వివరించారు.

ఎక్సైజ్ ఎస్ఐకు అవార్డు



ఎక్సైజ్ ఎస్ఐ విశ్వనాథ్‌కు అవార్డు అందజేస్తున్న అకున్ సబర్వాల్

మెదక్, నమస్తే తెలంగాణ : గుడుంబా నిర్మూలనకు విశేషంగా కృషి చేసిన ఎక్సైజ్ ఎస్ఐ విశ్వనాథ్‌కు అవార్డు దక్కింది. అంకితభావంతో విధులు నిర్వహించిన రాష్ట్రంలోని వంద మంది ఎక్సైజ్ అధికారులకు గురువారం హైదరాబాద్‌లోని ఎక్సైజ్ కమిషనరేట్ కార్యాలయంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ అవార్డులతోపాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా నుంచి విశ్వనాథం ఒక్కరే అవార్డుకు ఎంపికవడం విశేషం. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా డీసీ కేడీ శాస్త్రి, మెదక్ ఎక్సైజ్ ఈఎస్ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ గోపాల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు

మహిళలు అన్ని రంగాల్లో చైతన్యవంతం కావాలి

- ఆర్థిక స్వావలంబన దిశగా కృషి చేయాలి
- ఎలీప్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ కార్యక్రమం
- సందర్శించిన మున్సిపల్ పాలకవర్గం
- త్వరలో మెదక్‌కు రానున్న ఎలీప్ సంస్థ ప్రతినిధులు
- మెదక్‌లో సంస్థ ఏర్పాటుకు అంగీకారం
- డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి వెల్లడి

మెదక్ మున్సిపాలిటీ : మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మెదక్ మున్సిపల్ పాలకవర్గం, అధికారులు హైదరాబాద్‌లోని బాచుపల్లి ఎలీప్(అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రర్‌ప్రిన్యూర్స్ ఆఫ్ ఇండియా) ఇండస్ట్రియల్‌ఎస్టేట్‌ను సందర్శించడానికి వెళ్లారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎలీప్ సంస్థ ఆధ్వర్యం లో జరిగే మహిళలకు శిక్షణ, మహిళల ఆధ్వర్యంలో నడిచే సంస్థలను పరిశీలించారు. అక్కడ మహిళలకు శిక్షణ ఎలా ఇస్తున్నారు స్వయంఉపాధి కోసం ఏం చేస్తున్నారు అనే విషయాలను మహిళా కౌన్సిలర్లు క్షుణ్ణం గా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పా టు చేసిన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధిలో శిక్షణ పొందాలని అప్పుడే ఆర్థికంగా ఎదుగుతారని పేర్కొన్నారు. త్వరలో మెదక్ పట్టణంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు కోసం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.మెదక్ పట్టణంలో చాలా మంది మహిళలు ఉపాధి కోసం ఇబ్బందులు పడుతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకొని మహిళలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.



హాజరైన మున్సిపల్ పాలక వర్గం సభ్యులు, అధికారులు



మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

త్వరలో ఎలీప్ సంస్థ ప్రతినిధులు మెదక్ రాక...

మెదక్ పట్టణంలో మహిళలకు ఉపాధి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు కోసం హైదరాబాద్‌లోని బాచుపల్లి ఎలీప్ సంస్థ ప్రతినిధులు త్వరలో మెదక్‌కు రానున్నట్లు డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ఏర్పాటు కోసం కావలసిన వాటిపై చర్చించనున్నట్టు పేర్కొన్నారు. మెదక్ పట్టణంలో సంస్థ ఏర్పాటు చేయాలని ఎలీప్ సంస్థ ప్రతినిధులను డిప్యూటీ స్పీకర్ కోరారు. వెంటనే స్పందించిన ఎలీప్ సంస్థ ప్రతినిధులు మెదక్‌లో సంస్థ ఏర్పాటుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కార్యాచరణను ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్, వైస్ చైర్మన్ రాగి అశోక్, కమిషనర్ ప్రసాద్‌రావు, కౌన్సిలర్లు, ఎలీప్ సంస్థ ప్రతినిధులు రమాదేవి బృందం పాల్గొన్నారు.

టీడబ్ల్యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మెదక్ మున్సిపాలిటీ: తెలంగాణ మహిళా ఉపాధ్యాయ సమాఖ్య(టీడబ్ల్యూటీఎఫ్) జిల్లా క్యాలెండర్‌ను డీఈవో విజయకుమారి తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు విజయనిర్మల, ప్రధాన కార్యదర్శి గాయత్రి, కోశాధికారి బేబి సరోజ, కార్యదర్శులు విశ్వరూప, సుకన్య, పట్టణబాధ్యులు గాయత్రి, సరళ, ఫ్లోరెన్స్ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ నియామకంపై సీఎంకు కృతజ్ఞతలు

మెదక్ మున్సిపాలిటి: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమించినందుకు సీఎం కేసీఆర్, డిప్యూటీ సీఎం కడియం శ్రీహరిలకు కృతజ్ఞతలు తెలిపినట్లు హోలియదాసరి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే సభ్యులుగా దేవయ్య, విద్యాసాగర్, రాంబల్‌నాయక్, నీలదేవి, నర్సింహలను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నకిలీ విత్తనాలతో నిండా మునిగిన రైతులు

అల్లాదుర్గం: రాష్ట్ర ప్రభుత్వం రైతులకుఅనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తు కావల్సిన ఎరువులు సబ్సిడీపై అందిస్తూ,రైతును రాజు చేయడానికి ఓవైపు కృషి చేస్తుంది. మరోవైపు ఎరువుల దుకాణయాజమాన్యం రైతులకు నకిలీ విత్తనాలతోరైతులను ముంచుతున్నారు.మండల పరిధిలోని ముప్పారంలో నకిలీ పత్తి విత్తనాలతో పంట పండక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.గ్రామానికి చెందిన రైతులు సంగారెడ్డి,రాములు,నాగరాజుతో పాటు మరి కొంత మంది రైతులు ఉమ్మడి అల్లాదుర్గం మండల పరిధిలోని వట్‌పల్లిలోని ఎరువుల దుకాణాల నుంచి పత్తి విత్తనాలు కొనుగోలు చేసి పంటలు వేశారు.పత్తి పంట 7 నుంచి 8 ఫీట్ల వరకు పెరిగి కాయలు కాసింది.కాని పత్తి మాత్రం రాలేదు.ఎకరాకు సుమారు 8 క్వింటాల పత్తి రావల్సి ఉండగా ఎకరాకు క్వింటాకు మించి రాలేదు.పత్తి కాయకపోవడంతో తాము నకిలీ విత్తనాలు,మందులతో మోసపోయామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై సంబంధిత వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకపోయిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు.ఒక్కో రైతు సుమారు 5 నుంచి 10 ఎకరాల వరుకు పత్తిసాగు చేసినా దిగుబడి రాకపోవడంతో ఒక్కో రైతు సుమారు రూ.2లక్షల నుంచి 5లక్షల వరకు నష్టపోయారు.నష్టపోయిన విషయాన్ని రైతులు ఎరువుల దుకాణం యజమానులను అడిగితే తమకు ఎలాంటి సబంధం లేదంటున్నారని తెలిపారు. గ్రామంలో సుమారు 200 ఎకరాలలో పత్తి పండక రైతులు నష్టపోయారు.ఈ విషయం తెలసుకున్న తెలంగాణ మంజీరా రైతు సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్ గురువారం ముప్పారంలో నష్టపోయిన రైతుల పంటలను పరిశీలించారు.నకిలీ విత్తనా లు, మందుల వల్లపంట పండక రైతులు నష్టపోయారని,ఈ విషయంపై జిల్లా వ్యవసాయధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.



అల్లాదుర్గం: పత్తి పంటను పరిశీలిస్తున్న పృథ్వీరాజ్, రైతు సంఘం నాయకులు

వట్‌పల్లి కేంద్రంగా జోరుగా జీరో దందా

ఉమ్మడి అల్లాదుర్గం మండలంలోని వట్‌పల్లి కేంద్రంగా జోరుగా జీరో దందా కొనసాగుతుంది.జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో వ్యాపారులు నకిలీ విత్తనాలు,ఎరువులు విక్రయించి రైతులను మోసగించి యథేఛ్చగా అక్రమాలకు పాల్పడుతున్నారు. ఎరువులు, విత్తనాలు, మందులు విక్రయించినప్పుడు రైతులకు ఎలాంటి రశీదు ఇవ్వడం లేదు. పంట మీద ఉద్దెరకు విక్రయించడంతో అధిక ధరలకు విత్తనాలు,మందులు విక్రయిస్తున్నారు.రైతులు ఉద్దెర తీసుకోవడంతో రైతులు నోరెత్తడం లేదు.

నిండా ముంచిన నకిలీ విత్తనాలు

రామాయంపేట: నకిలీ విత్తనాలు రైతును నిండా ముంచాయి. నెలరోజులు గడిచి నా మొక్కజొన్న మొలకెత్తక పోవడంతో రైతు తీవ్ర ఆందోళనకు గరైంది.నిజాంపేట మ ండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన బురాని లక్ష్మి రెండు ఎకరాల్లో మొక్కజొన్న విత్తునాల కోసం మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో జెనెక్సు కంపెనీకి చెందిన నాలుగు బ్యాగులను తీసుకుని పొలంలో విత్తుకున్నారు. ఆరురోజులకే మొలకలు రావాల్సిన నెలరోజులు గడిచినా మొలకెత్తక పోవడంతో తీవ్ర ఆందోళనకు గురైన్నారు. విత్తనాలను తీసుకున్న దుకాణ యజమానిని విత్తనాలు మొలకెత్తలేదని చెప్పినా పట్టించుకోలేదన్నారు. విత్తన కంపెనీ యజమాని తన సిబ్బందితో పంట చేను పరిశీలించారు.అయినా ఇంతవరకు ఎలాంటి సమాచారం లేకుండా పోయారు.సంబంధిత దుకాణాదారుడిని సంప్రదిస్తే విత్తన బ్యాగులను ఇస్తానంటూ కటువుగా మాట్లాడాడని తెలిపింది.రెండు ఎకరాలకు పంట విత్తుకునేందుకోసం అప్పులు చేసి రూ.30 వేల ఖర్చు చేశామని తమకు పంట నష్ట పరిహారం సంబంధిత విత్తన కంపెనీ గాని వ్యాపారి గాని ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై రామాయంపేట వ్యవసాయ శాఖ అధికారులకు కూడా సమాచారాన్ని అందించినట్లు తెలిపారు.



రామాయంపేట: గోడు వెల్లబోసుకుంటున్న రైతు లక్ష్మి

‘8న టోల్‌గేట్ వసూళ్లను అడ్డుకుంటాం’

తూప్రాన్, నమస్తేతెలంగాణ : జీఎమ్మార్ నిర్మాణ సంస్థ 44వ జాతీయ రహదారిపై నిర్మాంచాల్సిన బ్రిడ్జిల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని పలువురు సర్పంచ్‌లు జీఎమ్మార్ సంస్థను డిమాండ్ చేశారు. తూప్రాన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిర్మించాల్సిన సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. తూప్రాన్ శివారులో నాగుపల్లి చౌరాస్తా వద్ద రూ.35 కోట్ల 35 లక్షలతో నిర్మించాల్సిన బ్రిడ్జితో పాటు మాసాయిపేట వద్ద రూ.1 కోటి 57 లక్షలు, జప్తిశివునూరులో రూ.3 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించాల్సిన మూడు బ్రిడ్జిలు నిర్మించాల్సిన సంస్థ ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని తెలిపారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకొని సుమారు రూ.42 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణాలకు మంజూరు చేయించాడని తెలిపారు. నిధులు మంజూరైన పనులు ప్రారంభించకపోవడంలో సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైన స్పందించి వెంటనే పనులు ప్రారంభించకపోతే ఈ నెల 8న టోల్‌గేట్ వద్ద ఆందోళనచేస్తామని హెచ్చరించారు. అవసరమైతే టోల్ వసూళ్లను అడ్డుకుంటామని ప్రకటించారు. ఈ సమావేశంలో ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్‌లు శివమ్మ, మధుసూదన్‌రెడ్డి, స్వామిలు పాల్గొన్నారు.

వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ

కలెక్టరేట్, నమస్తే తెలంగాణ : వృత్తి విద్య కోర్సుల్లో శిక్షణ పొందేందుకు స్వర్ణ భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్‌లో శిక్షణకు వచ్చే అభ్యర్థులు ఈ నెల 10లోపు సిద్దిపేటలోని తన నివాసంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. శిక్షణా సమయంలో ఉచిత బోధన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. 12 రకాల వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇస్తారని తెలిపారు. టైలరింగ్‌కు 5 రోజులు, డ్రెస్ మేకింగ్ 45 రోజులు, బ్యూటీ పార్లర్ కోర్సు 45, కంప్యూటర్ ట్రైనింగ్ 90 రోజులు, ప్లంబింగ్ 90 రోజులు, ఎలక్ట్రికల్ అండ్ హౌస్ వైరింగ్ 90, ఎయిర్ కండిషనర్ అండ్ రిఫ్రిజిరేటర్ల రిపేరు 90 రోజులు, ఫోర్ వీలరు రిపేరు 90 రోజుల, మ్యాన్ ప్యాక్చరింగ్ అసిస్టెన్సీ (ఫార్మా పాఠశాల) 90 రోజులు, సీసీ టీవీ శిక్షణ 90 రోజులు, ఆప్టికల్ ఫైబర్ కమ్యూనికేషన్స్ 90 రోజులు, హెవీ వెహికల్ డ్రైవింగ్ 40 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

సేద్యంలో ఇజ్రాయెల్ ఆదర్శం

❑ అధ్యయనానికి మన అధికారులు
❑ సాగు విధానాలపై అవగాహన కోసం ఇజ్రాయెల్‌కు
❑ రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి మంది, జిల్లా నుంచి 29 మందికి అవకాశం..
❑ ఈ నెల చివరి వారంలో పయనం...!



మెదక్, నమస్తే తెలంగాణ : డ్రిప్, పాలీహౌస్ పద్ధతులను ప్రపంచానికి పరిచయం చేసి సిరులు పండిస్తున్న ఇజ్రాయెల్ దేశస్తులు సేద్యంలో నూతన ఒరవడి ద్వారా ప్రపంచంలోనే అగ్రభాగాన నిలుస్తున్నారు. మురుగు నీటిని శుద్ధి చేసి వ్యవసాయానికి మళ్లించి అద్భుతంగా పంటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అక్కడి సాగు పద్ధతులను మన రాష్ట్రం రైతులకు పరిచయం చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలో మన వ్యవసాయ అధికారులను స్టడీ టూర్ పేరిట అక్కడికి పంపించాలని ఇటీవలే నిర్ణయించింది. ఈమేరకు ప్రభుత్వం రాష్ట్రం నుంచి వెయ్యి మంది వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను పంపాలని ఆదేశాలు జారీ చేసింది. జిల్లా నుంచి 29 మంది వ్యవసాయ అధికారుల బృందం 'ఎక్స్‌పోజర్ విజిట్' పేరిట ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నారు. తక్కువ వర్షపాతం ఉన్న వాతావరణ పరిస్థితుల్లోనూ పంటలు సాగు, నీటి వనరుల సద్వినియోగంపై క్షేత్ర స్థాయిలో పరిశీలన, అధ్యయనం చేయనున్నారు. జిల్లా నుంచి ఇజ్రాయెల్‌కు వెళ్లే అధికారుల బృందంలో కొంత మందికే పాస్‌పోర్టు ఉండగా, లేనివారికి పాస్‌పోర్టు సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఇటీవలే హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పాస్‌పోర్టు మేళా నిర్వహించి అందజేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి మందిని ఒకేసారి కాకుండా విడతల వారీగా పంపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈనెల చివరి వారంలో కొంత మంది జిల్లా నుంచి వెళ్లనున్నారు. ఈ మేరకు జిల్లాకు సంబంధించి అధికారుల వివరాలు పాస్‌పోర్ట్ నంబర్లతో పాటు పూర్తి వివరాలను రాష్ట్ర వ్యవసాయశాఖకు పంపించారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.



ఇజ్రాయిల్ వెళ్లేందుకు పాస్‌పోర్టు

తెలంగాణ రైతాంగానికి పరిచయం చేయడానికే...

ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి వ్యవసాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నుంచి కొంత మంది మాత్రమే ఇజ్రాయెల్‌కు వెళ్లే ఉన్నతాధికారులకే అవకాశం వచ్చింది. ఇజ్రాయెల్ ఎక్కువగా ఎడారి ప్రాంతం, నీటి వసతులు చాలా తక్కువగా ఉన్నప్పటికీ డ్రిప్, పాలీ హౌస్, ఇతర ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో వ్యవసాయం చేసి అధిక పంటల దిగుబడులు సాధిస్తున్నారు. అక్కడి విధానాలను తెలంగాణ రైతాంగానికి పరిచయం చేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదపడనున్నది.

పర్యటనకు వెళ్లేది వీరే...

జిల్లా నుంచి ఇజ్రాయెల్‌కు 29 మంది వెళ్లనున్నారు. వారిలో డీఏతో పాటు 23 మంది ఏవోలు, 5గురు ఏడీఏలు ఉన్నారు.

అక్కడి వ్యవసాయ విధానాలను అధ్యయనం చేసేందుకే..



ఇజ్రాయెల్ దేశంలోని ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాధించే దిశగా చర్యలు చేపట్టేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ పర్యటనకు పంపిస్తుంది. అక్కడి వ్యవసాయ విధానాలను అధ్యయనం చేసి క్షేత్రస్థాయిలో ఇక్కడ అమలు చేసే విధంగా ప్రణాళికలను రూపొందిస్తాం. ఈనెల చివరి వారంలో పర్యటనకు వెళ్లే అవకాశముంది.

-పరుశురాం నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి

మంచి ఫలితాలు ఉంటాయి..



వ్యవసాయ క్షేత్ర స్థాయి పర్యటన అధ్యయనంతో మరింత అవగాహన వస్తుంది. ఆ విధానాలను మన రాష్ట్రంలో అవలంభిస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఆధునిక పద్ధతులతో రైతాంగానికి మేలు చేయడంలో భాగంగా ప్రభుత్వం పర్యటనకు పంపిస్తుండడం మంచి పరిణామం.

-రెబల్‌సన్, మెదక్ మండల వ్యవసాయాధికారి

స్వచ్ఛత పనులపై ఢిల్లీ బృందం పరిశీలన



స్వచ్ఛత పనులపై కమిషనర్‌తో సమీక్షిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ ఢిల్లీ బృందం

దుబ్బాకటౌన్ : దుబ్బాకలో జరుగుతున్న స్వచ్ఛత పనుల తీరును పరిశీలించేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్ – 2018 ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందం దుబ్బాక నగరపంచాయతీని గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా బృందం సభ్యులు సోమ్‌నాథ్, రాజశేఖర్, ప్రశాంత్‌లతో పాటు సర్వేయర్ వెంకటేశ్‌లు కమిషనర్ నర్సయ్యతో సమీక్షించారు. ఈ సందర్భంగా గత ఏడాదిగా నగరపంచాయతీ వార్డుల్లో తీసుకున్న స్వచ్ఛత పనులకు చెందిన రికార్డులను వారు పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, చెత్తసేకరణ తదితర అంశాలపై వారు సమీక్షించారు. ప్రజల్లో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై ఆరా తీశారు. నగర పంచాయతీ కార్యాలయం సమీపంలో గోడలపై స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా వేసిన పెయింటింగ్‌ను బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది షాదుల్లాఖాన్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం తనిఖీ



కొల్చారం: మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో రవి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, ఖాళీ పోస్టుల గురించి ఆరా తీశారు. సిబ్బంది కొరతతో పనులు సాగడం లేదని ఎంపీడీవో వామనరావు సీఈవో దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి దరఖాస్తులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలే పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారం సర్వేతోనే సాధ్యమవుతుందన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కొల్చారం మండలానికి జడ్పీ నుంచి రూ.20 లక్షలు మంజూరుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వామనరావు, కార్యాలయ సూపరింటెండెంట్ గణేశ్‌రెడ్డిలు ఉన్నారు.

పర్యాటక కేంద్రంగా 'రామసముద్రం చెరువు'

ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి



దుబ్బాకటౌన్ : దుబ్బాక రామసముద్రం చెరువును రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తయారు చేస్తామని ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం చెరువు కట్టను ఆయన హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష్ ఏవియేషన్ సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. చెరువు కట్టపై జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి ఏవియేషన్ ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామసముద్రం చెరువును రాష్ట్రంలోనే మంచి పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని సీఎం కేసీఆర్ కోరిక అని... అది నెరవేర్చేందుకు మంత్రి హరీశ్‌రావు సహకారంతో సుందరంగా రూపుదిద్దుకుంటుందన్నారు. చెరువును సుందరంగా తయారు చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష్ ఏవియేషన్ ప్రతినిధులు డాక్టర్. సి.నవీన్‌రెడ్డి, డా.పురుషోత్తంరెడ్డిలు ముందుకొచ్చారని తెలిపారు. చెరువు కట్ట చివరన రూ. 50 లక్షలతో పైలాన్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు. సుమారు 900ల మీటర్ల పొడవున చెరువు కట్ట పై ఇప్పటికే ఎల్ఈడీ లైటింగ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం చెరువు కట్ట అభివృద్ధికి ఇటీవల రూ. 5 కోట్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుండెల్లి ఎల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వంగబాల్‌రెడ్డి, నాయకులు ఆసస్వామి, పర్సకృష్ణ, రొట్టె రమేశ్, ఇస్తారిగల్ల స్వామి, కొంగరి రాజయ్య, భాస్కర్‌రెడ్డి, గన్నెభూంరెడ్డి, తునికి లింగం, మాజీ జడ్పీటీసీ అబ్బుల రాజలింగంగౌడ్ పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధులపై
పరీక్షలు చేయించుకోవాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి



వైద్య పరీక్షలు చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

నర్సాపూర్,నమస్తేతెలంగాణ : అసంక్రమిత వ్యాధులపై ప్రజలు పరీక్షలు చేయించుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో విజయలక్ష్మి అన్నారు. గురువారం నర్సాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అసాంక్రమిత వ్యాధుల సమగ్ర ఆరోగ్య పరీక్షలను నర్సాపూర్ సర్పంచ్ వెంకటరమణారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో 30 సంవత్సరాలు పైబడినవారిలో అసంక్రమిత వ్యాధులున్న వారిని గుర్తించడానికి వైద్యసిబ్బంది ద్వారా ఉచితంగా పరీక్షలు జరుపుతున్నట్లు చెప్పారు. బీపీ, షుగర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ తదితర వ్యాధులను నిర్ధారించడానికి వైద్యసిబ్బంది ద్వారా పరీక్షలు జరిపి పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, క్లస్టర్ హెల్త్‌ఆఫీసర్ గోదావరి, ఎంపీహెచ్‌వో రాజయ్య, హెల్త్‌ఎడ్యుకేటర్ లక్ష్మణ్, వైద్య సిబ్బంది చందు, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, నిర్మల, వినోద, శాంతి, సునంద ఆశవర్కర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఫైనాన్స్ కంపెనీలలో సీనియర్/జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సూపర్‌వైజర్స్, డేటా ఎంట్రీ, కలెక్షన్ బాయ్స్ కావలెను. జీతం: 17,500/- to 24000/- రూం+భోజనం ఫ్రీ, Q:10th to Degree, బైక్ సౌకర్యం, M/F కావలెను. ఫోన్:7901537201, 7901537128. NLG_10606

★Wanted Primary Teachers for Geetha School-Chegunta Contact : 9100995918 (beena Mathew), 9100995919 (Yadagiri), Mail : geethahschegunta@gmail.com NT-00

KIDNEY STONES

★మూత్రపిండాల్లో రాళ్ళ సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 40 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones, Opp: Rly. డిగ్రీ కాలేజ్, తార్నాక. Sec-bad. Ph: 9550336677, 9866007924. NT-195341

★SS గ్రూప్ కంపెనీలలో పనిచేయుటకు All సూపర్‌వైజర్స్, ప్రొడక్షన్ సూ॥వైజర్స్, B.Sc. కెమిస్ట్రీ, ITI ట్రేడ్స్, హెల్పర్స్, ప్యాకర్స్ అర్జంటుగా కావలెను. జీ : 13000 - 18000/-. రూం+ మీల్స్ సౌ॥. Q : 5th–డిగ్రీ, డై॥ఆఫీస్ Ph: 7330266175 NT-195339

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందుతగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వెంటనే కావలెను

★మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పని చేయుటకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th నుండి 10th, ITI, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, స్త్రీ/పు, జీ: 18K to 24K, రూం+భో॥ ఫ్రీ. అనుభవం అవసరం లేదు. Ph : 9502428163/ 7793973822. NT-189828

SEX POWER FULL

★ఆదివాసీ ఆయుర్వేద వన మూలిక నవయవ్వన అద్భుత దివ్య ఔషధం రతిసంభోగంలో అతి శక్తికల్గించును, లింగం దృడంగా వుండును. వీర్యం గట్టిపడి స్థంభించును, వయస్సుపైబడిన వారు సైతం వాడవచ్చును. Ph: 9030102200, 9989274075. NT-195125

ఉద్యోగ అవకాశాలు

★కొత్త బ్రాంచ్ పోస్టుల కొరకు 10th to డిగ్రీ, ITI చదివి ఖాళీగా ఉన్న యువకులకు HBCO కంపని నందు పర్మినెంట్‌గా జాబ్స్ కలవు. వయస్సు: 18–28 సం॥లోపు గమనిక రూం ఫ్రీ, నో ఫీజు. ఫోన్: 8499084311, 7287969018. NTZ-185475

JOB'S APPLY NOW

★JSR Group Sun City యాదగిరిగుట్ట WGL హైవేలోని వెంచర్‌లలో ఎగ్జిక్యూటివ్స్ & టీం లీడర్స్ M/F కావలెను. Age 25 above జీతం+ కమీషన్+ఇన్సెంటివ్స్. సం॥ 7794003727. NTK-180400

ప్రకటనదారులకు గమనిక

GST

01-07-2017 నుండి ప్రతి ప్రకటన పై GST (Goods and Service Tax) అదనం.

NEET MODEL PAPER

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



(Dwaraka) https://t.me/telugudailynews

Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere

29) Select the correct option

II	
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5 3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

4) Both 1 &2

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H2S & CO2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO2 into organic acid in night and releasing Co2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure
A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium
d) Pulmonary Vein	

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే $[n(P(A))] = 2^x$

ఉదా:

n(A) = 2 అయితే $[n(P(A))] = 2^2 = 4$

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.



తుల్యసమితులు అన్నిసమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}

K= {a, e, i, o, u}

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. జాబితా రూపం/రోస్టర్ రూపం

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం

N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

N = {1, 2, 3, 4, ...}

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. పరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= $\{x/x\varepsilon Z, x^2 < 30\}$



బి. K= $\{x/x\varepsilon R, x^2 =1\}$

సి. R= {x/xεN, x+1=2}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. అపరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}

Z = {.......−3, −2, −1, 0, 1, 2, 3, ...}

W = {0, 1, 2, 3, ...}

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. R= {x/x εN, x+2=2}

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. R= $\{x/x\ \varepsilon N, x^2=4\}$

డి. పైవన్నీ

సమాధానం:డి

2. విశ్వసమితి

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, B లను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా-1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా-2:

E = {a, e, i, o, u}

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?

సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

w = {0, 1, 2, 3 ....}

n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; −1εIR, (−1)2 = 1

F = {1, −1}

n(F) = 2

4. తుల్య సమితులు


బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.
- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A~B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}
   B⊂A అవుతుంది.
2. B = {2, 4, 6}, B = {2, 4, 6}
   B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.
   A⊂A (పరావర్తన ధర్మం)
2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}

B⊂A, B≠A

7. ఉన్నత సమితి

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}
   B⊃A, B≠A
   B, Aకు క్రమోప సమితి.
   A, Bకు ఉన్నత సమితి. A⊃B
2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}
   B⊂A, B=A
   B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.
2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.
3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య =2^n

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1

iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నేడు టేక్మాల్‌లో ఎమ్మెల్యే పర్యటన

టేక్మాల్: నేడు మండలంలో అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ పర్యటించనున్నట్లు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సయ్యద్ యూసూఫ్ తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. అచ్చన్నపల్లి పంచాయతీ పరిధిలోని చంద్రుతండా, ఎల్లుపేట గ్రామపంచాయతీ పరిధిలోని నల్లకుంట తండా, షాబాద్ తండా, దండువానికుంట తండాలకు రవాణా సౌకర్యం కోసం రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. వేల్పుగొండలోని ఆరోగ్య ఉపకేంద్రం భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం ఎల్లుపేటలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు యూసూఫ్ చెప్పారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హాజరై పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



వైన్స్‌లో మద్యం బాటిళ్లను పరిశీలిస్తున్న ఎక్సైజ్ సీఐ

రేగోడ్: ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ ఎక్సైజ్ సీఐ గోపాల్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని వైన్స్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. మద్యం స్టాక్‌ను పరిశీలించి ఆయన విలేకరులతో మాట్లాడారు. నకిలీ మద్యం అమ్మితే సమాచారం ఇవ్వాలని సూచించారు. అదే విధంగా అధిక ధరలకు మద్యాన్ని అమ్మకూడదన్నారు. గంజాయి, సారాయి, కల్తీ కల్లు తయారీలను ఇప్పటికే నియంత్రించడం జరిగిందని ఒక వేళ ఎక్కడైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు

అయుత ధర్మ దీక్షను విజయవంతం చేయండి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ నాయకులు

రేగోడ్: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని 7వ తేదీన గజ్వేల్ పట్టణంలో నిర్వహించనున్న అయుత ధర్మ దీక్ష సభను విజయవంతం చేయాలని మండల సీపీఎస్ అధ్యక్షుడు సాయిలు కోరారు. గురువారం ఎంఆర్‌సీ కేంద్రం వద్ద అయుత ధర్మ దీక్ష సభ వాల్‌పోస్టర్‌ను ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ అమలు కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులపై మరింత సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాములు, ఉపాధ్యక్షుడు నజీర్, కోశాధికారి వీరప్ప పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

పెద్దశంకరంపేట: ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మండలంలోని ఆ యాఉపాధ్యాయల సం ఘాల నేతలు గురువారం స్థానిక మోడల్ పాఠశాల ఆవరణలో వాల్‌పోస్టర్‌ను విడు దల చేశారు. ఈకార్యక్రమంలో టీపీటీఎస్ అధ్యక్షుడు రామకృష్ణాగౌడ్, టీటీఎఫ్ అధ్యక్షుడు సంగమేశ్వర్, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సంజీవ్, కుమార్, శంకర్, రాధాకిషన్, తదితరలున్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



టేక్మాల్: ఎస్సీ, ఎస్టీ కమిషన్‌చైర్మన్ గా ఎన్నికైన ఎర్రో ళ్ల శ్రీనివాస్‌ను నగరంలోని తెలంగాణ భ వన్‌లో టేక్మాల్ మండలానికి చెందిన టీఆర్ఎస్‌సీనియర్ నాయకుడు డా.సాయికలిశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం మొదటి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎన్నికకావడం పైసంతోషాన్ని వ్య క్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్‌ను చైర్మన్‌గా ఎన్నిక చేసిన ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, మంత్రి హరీశ్‌రావుకు సాయి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



పెద్దశంకరంపేట:రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌సీఈఆర్‌టీ రాష్ట్ర బృందం సభ్యుడు రవీందర్‌రెడ్డి

పెద్దశంకరంపేట:ప్రభుత్వపాఠశాలల్లోనే మెరగైన విద్య లభిస్తుందని రాష్ట్ర విద్య పరిశోధక మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) బృందం సభ్యుడు రవీందర్‌రెడ్డి అన్నారు, గురువారం స్థానిక కస్తూర్బా ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, మండలపరిధిలోని బద్దారం ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా స్థానిక కస్తూర్బా పాఠశాలలో రవీందర్‌రెడ్డి మా ట్లాడుతూ త్రీ ఆర్స్ ఆధారంగా పాఠశాలల్లో కొనసాగిన విద్యాబోధనపై పునఃపరిశీలన చేస్తున్నామన్నారు. నేటి సమాజంలో ప్రాథమిక స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారే ఉన్నత శ్రేణి ఉద్యోగాల్లో ఉన్నారనే విషయాన్ని మరిచిపోకూడదన్నారు. అనంతరం పదోతరగతిలో కొనసాగుతున్న విద్యాబోధన తీరును స్వయంగా పరిశీలించారు.



టేక్మాల్: పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకుడు

టేక్మాల్: విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి నిర్వహించిన త్రీఆర్స్ పోగ్రామ్ మండలంలో మంచిఫలితాలు సాధించిందని రాష్ట్ర పరిశీలకుడు భానుప్రకాశ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలతోపాటు తం పులూర్‌లోని ఉన్నత పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. అనంతరం సంబంధించిన రికార్డులను పరిశీలించారు. త్రీఆ ర్స్‌పై ఉపాధ్యాయులతో విడివిడిగా అభిప్రాయాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో టేక్మా ల్ ఎంఈవో నర్సింహులు, ప్రధానోపాధ్యాయులు వహీద్ పాషా, దుర్గమ్మ, ఉన్నారు.

కస్తూర్బా పాఠశాల ప్రారంభించిన రాష్ట్ర బృందం

పాపన్నపేట: మండల పరిధిలోని వివిధ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎల్ఈపీ, త్రీఆర్స్‌పై రాష్ట్రబృందం పరిశీలించారు. ఇందులో భాగంగా పాపన్నపేట కస్తూర్బా గురుకుల పాఠశాల, సీతానగర్ ప్రాథమిక పాఠశాలలను వారు పరిశీలించారు. త్రీ టెస్టులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రాష్ట్ర పరిశీలకుడు బసప్ప ఆధ్వర్యంలో సీఆర్పీలు మహేశ్వరి, సత్యనారాయణరెడ్డి, దుర్గయ్య పరిశీలించగా ఉపాధ్యాయులు జ్యోతి, మమత, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

మెదక్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్ నంబర్లు

మెదక్	9392037100
మెదక్‌మున్సిపాలిటీ	9440189965
మెదక్ కలెక్టరేట్	9490010025
మెదక్ రూరల్	9989936308
చిన్నశంకరంపేట	9959041961
హవేళిఘనపూర్	9542522093
పెద్ద శంకరంపేట	9441216720
పాపన్నపేట	9396411142
టేక్మాల్	9949504071
రేగోడ్	9949987965
అల్లాదుర్గం	9441647810

బీబీ పాటిల్ క్యాలెండర్ ఆవిష్కరణ



అల్లాదుర్గం: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

అల్లాదుర్గం:జహిరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌కు చెందిన 2018 క్యాలెండర్‌ను మండల కేంద్రమైన ంలో టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బ్రహ్మం గురువారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో నాగరాజు,లతీఫ్,గోపాల్,నవీన్, రమేశ్. పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

హవేళిఘణపూర్: టీపీటీఎఫ్ 2018 క్యాలెండర్‌ను గురువారం మండల విద్యాధికారి నీలకంఠం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హవేళిఘణపూర్, మెదక్ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిషన్, నాగరాజు, ఎం.గోపాల్, సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్, జిల్లా కౌన్సిలర్స్ పి.పవన్, ఎం. లక్ష్మీనారాయణగౌడ్, ఎండి.ఫయాజ్‌అలీ, ఇమ్రాన్, ఉమామహేశ్వర్, నర్సింహులు, భాస్కర్‌రెడ్డి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దశంకరంపేట: మండల యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను స్థానిక మండల వనరుల కేంద్రంలో గురువారం స్థానిక ఎంఈవో పోచయ్య యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో యూటీఎప్ మండల అధ్యక్షులు బి. హీరామెన్, ప్రధాన కార్యదర్శి సంజీవ్, కోశాధికారి శివుడు శివుడు, చరణ్‌సింగ్, శంకర్, పా ల్గొన్నారు.



హవేళిఘణపూర్: టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో నీలకంఠం



పెద్దశంకరంపేట:యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న ఏంఈవో పోచయ్య

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

మెదక్ మున్సిపాలిటీ :విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని డాన్‌బాస్కో పాఠశాలలో స్పోర్ట్స్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజ్వలన కార్యక్రమం చేసి స్పోర్ట్స్ ఫెస్టివల్‌నుప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్‌ను పాఠశాల యజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ నెల 4,5, 6వ తేదీల వరకు క్రీడలు కొనసాగుతాయని, నర్సరీ నుంచి 10వ తరగతి వరకు బాలబాలికలు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, ఎంఈవో నీలకంఠం ప్రిన్సిపాల్ ప్రమోద్ జాన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కొండగొర్రెను కాపాడిన అటవీశాఖ అధికారులు



గొర్రెకు చికిత్స అందిస్తున్న పశువైద్య సిబ్బంది


పెద్దశంకరంపేట : వేటగాళ్ల ఉచ్చులో పడి ఒక కాలును విరగొట్టుకొని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్న కొండగొర్రెను స్థానికుల సహాయంతో అటవీశాఖ అధికారులు కాపాడిన సంఘటన గురువారం రేగోడ్ మండలంలో చోటు చేసుకుంది. రేగోడ్ మండలం మర్పల్లి గ్రామ శివారులో కొందరు వేటగాళ్లు కొండ గ్రొరెల కోసం బోనులను ఏర్పాటు చేశారు. గురువారం వేకువజామున ఒకకొండగొర్రె ఆబోనులో చిక్కుకొని ఒక్క కాలువిరిగిపోగా తీవ్రరక్తస్రావంతో ఉన్న దానిని చూసిన స్థానికులు రేగోడ్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్‌కు సమాచారం అందించారు. అతను వెంటనే పెద్దశంకరంపేటలో సెక్షన్‌అధికారి వెంకటరామయ్యకు సమాచారం అందించగా అధికారులు వాహనంలో గ్రామానికి వెళ్లి బోనులో ఉన్న కొండ గొర్రెను విడిపించి పశువైద్యశాలకు తీసుకవచ్చి చికిత్సలు నిర్వహించారు. ఈసందర్భంగా సెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ మూడు, నాలుగు రోజుల చికిత్స తర్వాత కొండగొర్రెను మెదక్‌లోని జింకల పునరుత్పత్తి కేంద్రానికి కొండ గొర్రెను తరలిస్తామన్నారు. మూగజీవాన్ని కాపాడిన అటవీశాఖ అధికారులకు స్థానికులు అభినందించారు.


8 నుంచి జై సేవాలాల్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

రేగోడ్ : మండలంలోని దోసపల్లి పంచాయతీ పరిధిలో గల కాకంచ తండాలో ఈ నెల 8వ తేదీ నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించడం జరుగుతుందని జై సేవాలాల్ యువజన సంఘం బాధ్యులు సుభాష్, రవి, వసంత్, రంజిత్ తెలిపారు. టౌర్నమెంట్లో గెలుపొందిన విజేతల్లో విన్నర్ జట్టుకు రూ.5011, రన్నర్ జట్టుకు రూ.2011 నగదు బహుమతిని అందజేస్తామని చెప్పారు. పాల్గొనే జట్టు రూ.500ల ఎంట్రీ ఫీజును చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి స్థాయి వివరాల కోసం 9912123580, 9542225610 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

జాతీయస్థాయి డాడ్జ్‌బాల్ పోటీలకు


జిల్లా విద్యార్థులు


బి.సందీప్


బి.శ్రీకాంత్


కె.రజినీకాంత్


ఎం.వినయ్


బి.అఖిల


కె.సౌమ్య


వి.ప్రత్యూష


ఎ.విశాలక్ష్మి

- **రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు**
- **8మంది క్రీడాకారుల ఎంపిక**
- **ఈనెల 8న మహారాష్ట్ర అమరావతిలో జాతీయ స్థాయి పోటీలు**
- **ప్రాచుర్యం పొందుతున్న క్రీడలో విద్యార్థులు ప్రతిభ**

కొండపాక: 2017 డిసెంబర్ 19న కొండపాకలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి డాడ్జ్‌బాల్ పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు పాల్గొని ప్రతిభ చూపింది. కాగా ఈ పోటీలలో సిద్దిపేట జిల్లాకు చెందిన క్రీడారత్నాలు తమ సత్తాను చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 బాలబాలికల విభాగంలో జిల్లా నుంచి 8మంది క్రీడాకారులు ఎంపికవడం విశేషం. ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న డాడ్జ్‌బాల్ క్రీడలో తమదైన శైలిలో ప్రతిభను చూపి సెలక్టర్ల దృష్టిని జిల్లా విద్యార్థులు ఆకర్షించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా విద్యార్థులు పాల్గొనగా, ఏకంగా 8మంది క్రీడాకారులు సిద్దిపేట నుంచి జాతీయ స్థాయికి ఎంపికై అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలోనే తొలిసారిగా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో డాడ్జ బాల్ రాష్ట్రస్థాయి పోటీలను కొండపాకలో నిర్వహించారు. ఈ పోటీలకు రాష్ట్రంలోని ఐదు జిల్లాల క్రీడాకారులు హాజరవ్వగా, సెలక్టర్లు అండర్-17 బాలుర విభాగంలో పది మందిని , బాలికల విభాగంలో 10మంది క్రీడాకారులను జాతీయ స్థాయి ఎంపిక చేయగా, ఉమ్మడి జిల్లా నుంచి నలుగురు బాలురు, నలుగురు బాలికలు ఎంపికై తెలంగాణ రాష్ట్ర డాడ్జ్‌బాల్ జట్టులో అగ్రభాగాన్ని అందుకున్నారు.

జాతీయ స్థాయి పోటీలకు..



63వ జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి అండర్-17బాలికల విభాగంలో నలుగురు విద్యార్థినులు ఎంపికయ్యారు. సిద్దిపేట రూరల్ మండలం జక్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె.సౌమ్య, సిద్దిపేట బాలికల పాఠశాలకు చెందిన వి.ప్రత్యూష, గట్యామల్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బి.అఖిల, సిద్దిపేటలోని సహస్ర హైస్కూల్‌లో చదువుతున్న ఎ.విశాలక్ష్మిలు ఎంపికయ్యారు. బాలుర విభాగంలో చిన్నకోడూరు జడ్పీహెచ్‌కు చెందిన బి.సందీప్, సిద్దిపేట ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె. రజనీకాంత్, కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన ఎం.వినయ్, మిరుదొడ్డి మండలం చెప్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన బి. శ్రీకాంత్‌లు ఎంపికయ్యారు.

మహారాష్ట్రలోని అమరావతికి..

ఈనెల 8నుంచి 10వ తేదీ వరకు మహారాష్ట్రలోని అమరావతిలో 63వ జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ డాడ్జ్‌బాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా క్రీడాకారులు హాజరవుతున్నారు. తెలంగాణ నుంచి 10మంది బాలికలు, 10మంది బాలురు హాజరవుతున్నారు. మెదక్, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాలకు చెందిన క్రీడాకారులు తెలంగాణ డాడ్జ్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. జాతీయ స్థాయిలో పోటీ పడేందుకోసం రాష్ట్ర డాడ్జ్‌బాల్ జట్టు అమరావతికి వెళ్లనుంది. ఎస్‌జీఎఫ్ క్రీడ నిర్వాహకులు క్రీడాకారులు వెళ్లేందుకోసం పూర్తిస్థాయి ఏర్పాట్లను చేశారు. క్రీడాకారులకు దుస్తువులతో పాటు షూలను కూడా అందజేస్తున్నారు. తెలంగాణ జట్టు జాతీయ స్థాయిలోనూ రాణించే విధంగా క్రీడలో నిష్ణాతులైన వారి చేత శిక్షణ అందిస్తున్నారు.

డాడ్జ్‌బాల్ క్రీడ ప్రత్యేకతలు..

డాడ్జ్‌బాల్ క్రీడ అనేది మొన్నటి వరకు మన దేశంలోని పాఠశాలల్లో సరద కోసం ఆడించిన ఆట. విద్యార్థులే కాదు పెద్దలు సైతం ఈ ఫన్నీ గేమ్‌ను ఆడి ఆనందాన్ని వెలిబుచ్చే వారు. అయితే ఈ క్రీడకు ఆమెరికా దేశస్తులు మెరుగులద్ది క్రీడ నియమనిబంధనలు రూపొందించి ప్రత్యేక క్రీడగా రూపొందించారు. ఇప్పుడిప్పుడే ఈ క్రీడ అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందుతుంది. జాతీయ స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఈ క్రీడను గుర్తించి విద్యార్థులకు డాడ్జ్‌బాల్ క్రీడను నేర్పడంతో పాటు ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించేందుకు ఎస్‌జీఎఫ్ క్రీడల్లో చేర్చింది. తక్కువ ఖర్చు, క్రీడ పరికరాలతో ఈ ఆటను ఆడిస్తారు. క్రీడల నిర్వహణ కోసం తక్కువ స్థలంలోనే కోర్టును ఏర్పాటు చేసి వెసులుబాటు ఈ క్రీడకు మరింత ఆధారణను తీసుకవస్తున్నది. కేవలం రెండు బాల్స్, ఇరు జట్లలో పది మంది క్రీడాకారుల చొప్పున ఈ క్రీడను నిర్వహిస్తారు. 5-5నిమిషాల చొప్పున మూడు సెట్లలో ఈ క్రీడను నిర్వహించి విజేతను నిర్వహిస్తారు. వినోదంతో పాటు మానసిక, శారీరక దృఢత్వాన్ని అందించే క్రీడగా డాడ్జ్‌బాల్ మన క్రీడాకారులను ఆకట్టుకుంది.

అరుదైన క్రీడలో అద్భుత రాణింపు



డాడ్జ్‌బాల్ క్రీడ అందరికీ కొత్తదే. ఫన్నీగేమ్‌గా వ్యాయామ విద్యార్థులకు పాత ఆటే అయిన సవరించుకున్న నియమనిబంధనలతో అంతర్జాతీయ క్రీడగా అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ అరుదైన క్రీడలో జిల్లా క్రీడాకారులు నైపుణ్యంతో రాణించారు. సిద్దిపేట జిల్లా క్రీడాకారులు 8మంది జాతీయ స్థాయికి ఎంపికావడం అభినందనీయం. ఇదే ఉత్సాహంతో జాతీయ స్థాయిలోనూ క్రీడాచాతుర్యాన్ని కనబర్చి తెలంగాణకు పేరుకు తీసుకరావాలి. జాతీయ స్థాయి క్రీడల కోసం వెళ్తున్న విద్యార్థులకు కావాల్సిన ఏర్పాట్లను అందించాం. విద్యార్థులతో పాటు ఇద్దరు కోచ్‌లను వెంట పంపుతున్నాం.


-పాతూరి సుజాత, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి


రాష్ట్రస్థాయి డాడ్జ్‌బాల్ పోటీలో గెలుపొందిన ఉమ్మడి మెదక్ జిల్లా బాలుర జట్టు (ఫైల్)


రాష్ట్రస్థాయి డాడ్జ్‌బాల్ పోటీలో గెలుపొందిన ఉమ్మడి మెదక్ జిల్లా బాలికల జట్టు(ఫైల్)

ఆర్థిక ఇబ్బందులతో ఒకరి మృతి

వెల్దుర్తి : రెండెకరాల వ్యవసాయ సాగు కోసం అప్పులు చేసి బోరుబావులను తవ్వించగా నీరు రాకపోవడంతో అప్పులను తీర్చేదారి కనబడక ఆయన ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొప్పులపల్లిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పాంబండ రాములు(33)కు రెండు ఎకరాల పొలం ఉంది. రెండు సంవత్సరాల క్రితం నాలుగు బోరుబావులను తవ్వగా చుక్కనీరు రాకపోవడంతో ఉన్న రెండు ఎకరాల్లో ఎకరం పొలం అమ్మి అప్పులను తీర్చాడు. ఎకరం పొలంలో నెల రోజుల క్రితం మరో రెండు బోరుబావులను తవ్వగా అందులో కూడా నీరు రాకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక, కుటుంబ పోషణ భారం కావడంతో బుధవారం రాత్రి తన నివాసంలోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాములుకు మొదటి భార్య బాగ్యమ్మ మృతిచెందగ, గత సంవత్సరం క్రితం రజితను వివాహం చేసుకున్నాడు. మొదటి భార్య పిల్లలు సౌమ్య, అఖిల్‌తో పాటు రెండో భార్య రజితకు 23 రోజుల గౌతమిలు, తల్లి మల్లమ్మలు ఉన్నారు. విషయం తెలుసుకున్న గ్రామ టీఆర్ఎస్ నాయకులు నర్సింహరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే సహకారంతో వారి కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసుకోని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా దవాఖానకి తరలించారు.


రాములు మృతదేహం కూతురు, కుమారుడు.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

వెల్దుర్తి: వ్యవసాయ పొలంలో సాగు పనులు నిర్వహిస్తుండగా ట్రాక్టర్ బోల్తా పడగా వ్యక్తి మృతిచెందిన సంఘటన మానేపల్లిలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పుల్లబోయిన వెంకటయ్య(42) గ్రామశివారు ఊరచెరువు పక్కనున్న పొలంలో గురువారం పనుల కోసం ట్రాక్టర్‌తో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడగా ట్రాక్టర్‌ను నడుపుతున్న వెంకటయ్య ట్రాక్టర్ కిందపడి మృతిచెందారన్నారు. మృతుడికి భార్యలు సుగుణ, స్వరూప, కుమారులు గణేశ్, దుర్గపతి, కూతురు ఐశ్వర్యలు ఉన్నారు. కేసు నమోదు చేసి పోలీసులు మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా దవాఖానకి తరలించారు.వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు, బంధువులు

బెల్టుషాపు నిర్వాహకుడిపై కేసు

టేక్మాల్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టుషాపు నిర్వాహకుడిపై టేక్మాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ ఎల్లాగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... ధనూర గ్రామానికి చెందిన కిష్టాగౌడ్ కిరాణ దుకాణం నడుపుతూ అందులోనే మద్యాన్ని విక్రయిస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు బెల్టుషాపుపై దాడి చేసి 24 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు

ఈవ్‌టీజర్‌లుంటే సమాచారమివ్వాలి

తూప్రాన్, నమస్తేతెలంగాణ: ఈవ్‌టీజింగ్ బెడద ఉంటే తనకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ-2 మురళీ విద్యార్థులకు సూచించారు. తూప్రాన్ బస్టాప్‌లో గురువారం సాయంత్రం విద్యార్థులకు ఈవ్‌టీజింగ్‌ను ఎదుర్కొనే అంశాలపై అవగాహన కల్పించారు. యువకులు ఎవ్వరైన ఇబ్బందులకు గురిచేస్తే తమకు సమాచారం అందించాలని సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈవ్ టీజింగ్ సమస్య ఎదురైతే ఎలా ఎదుర్కోవాలో వివరించారు. మెలుకువలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews



రైతన్న శ్రేయస్సే ధ్యేయంగా తెలంగాణ సర్కార్ ముందుకు సాగుతున్నది. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ అన్నిరకాలుగా ఆదుకుంటున్నది. ఏ సీజన్‌లో ఏ పంట వేసుకోవాలో వ్యవసాయ అధికారులు తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్నారు. భూసార పరీక్షలు, సాగు పద్ధతులను వ్యవసాయ అధికారులు తెలియజేస్తున్నారు. పంట యాజమాన్య పద్ధతులపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం....

- అల్లాదుర్గం






మట్టిని పరీక్షించి ఎరువులు వాడాలి
సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడి
సాగు పద్ధతులు పాటిస్తే లాభాల పంట



మట్టి పరీక్షలతో మేలు





సేంద్రియ యాజమాన్యం పద్ధతులు...

- అవసరమైన మేరకే దున్ని నేల కోతకు గురికాకుండా జాగ్రత్త తీసుకోవాలి.
- నీటి పొదుపుతోపాటు పశుపోషణకు ప్రాధాన్యమివ్వాలి.
- అంతర పంటలు వేయడం, పంట మార్పిడి తప్పనిసరిగా పాటించాలి.
- పచ్చిరొట్ట ఎరువుకు ప్రాధాన్యమివ్వాలి.
- వ్యవసాయ వ్యర్థాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి.
- కలుపు నివారణ, కుళ్లిన చెత్తను వాడడం, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు విరివిగా వాడాలి. రసాయనాలు వాడకుండా ఉంటే భూసారాన్ని పెంపొందించుకోవచ్చు. జీవ నియంత్రణ పద్ధతులకు, వృక్ష సంబంధ మందులకు ప్రాధాన్యమివ్వాలి.

లాభాలు...

పరిసరాల మిత్రత్వానికి, కాలుష్య నివారణకు దోహదపడుతుంది. జీవ వైవిధ్యానికి నాంది. జన్యు వైవిధ్యం ఏర్పడుతుంది. నేల గుల్లబారుతుంది. మురుగు సౌకర్యం పెరుగుతుంది. దీర్ఘకాలిక సుస్థిరత. నేల పునరుద్ధరణ, భూసార పరిరక్షణ జరుగుతుంది. పంట నాణ్యత, ఉత్పత్తులు మంచి రంగు, రుచి, వాసన, నిల్వ ఉండే గుణం కలిగి ఉంటాయి. అంతర పంటలు వేసుకోవడం వల్ల రైతు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉండదు. చీడపీడల తాకిడి తక్కువగా ఉంటుంది. సహజసిద్ధంగా నేలలో ఉండే పోషకాలు మొక్కలకు బాగా లభ్యమవుతాయి.

భూసార పరీక్ష.. పొలానికి రక్ష..

అధిక దిగుబడి పొందడంలో నేల స్వభావము, భూసారం కీలకంగా ఉంటుంది. అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గి దిగుబడి తగ్గుతుంది. దీనికి తోడు పెట్టుబడి అధికమవుతుంది. అయితే భూసార పరీక్షలపైనే పంటల దిగుబడి ఆధారపడి ఉంటుంది.

భూసార పరీక్ష అంటే ఏమిటీ...

పొలం నుంచి సేకరించిన మట్టి నమూనాలను వివిధ భౌతిక, రసాయన పరీక్షల ద్వారా పోషక పదార్థాల పరిమాణాన్ని లెక్కగడుతారు. భూమిలోని పోషకాల ఆధారంగా ఏ పంట వేయాలి, ఎంత మోతాదులో ఎరువులు వాడాలో తెలుసుకోవచ్చు.

భూ పరీక్షల వల్ల ప్రయోజనాలు...

పొలంలోని పోషక పదార్థాల స్థాయిని తెలుసుకోవచ్చు. భూమి భౌతిక, రసాయన స్థితిని బట్టి ఏ పంటలు వేసుకోవాలో తెలుసుకోవచ్చు. మట్టి పరీక్ష ఫలితాలను బట్టి ఏ పంటకు ఏయో మోతాదులో ఎరువులు వాడాలో తెలుసుకోవచ్చు. పంట పొలాల్లో చౌడు, ఆమ్ల స్థాయిని నిర్ధారించి, బాగు చేయడానికి సరైన పద్ధతులు సిఫారసు చేయవచ్చు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకునే వీలుంటుంది. భూముల్లో ఉన్న ఉదజని సూచిక, లవణ సూచిక, సేంద్రియ కర్బనము, నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి వాటితో పాటు అధిక దిగుబడికి వేయాల్సిన ఎరువుల మోతాదు తెలుసుకోవచ్చు. భూసార పరీక్షల ఆధారంగా పంట భూములు నిస్సారం కాకుండా పశువుల పెంట, కంపోస్టు, పచ్చిరొట్ట వంటి సేంద్రియ ఎరువులతోపాటు ఏ ఎరువులు వాడాలో తెలియజేస్తారు.

సేంద్రియ వ్యవసాయం లాభసాటి...

సేంద్రియ వ్యవసాయం ద్వారా భూసారం పెరుగుతుంది. నాణ్యమైన పంటలు పండించవచ్చు. పంటలో పురుగులు, తెగుళ్ల నివారణకు రసాయన ఎరువులు కాకుండా ప్రకృతి సిద్ధమైన ఆకులు, గింజలతో కషాయాలు తయారుచేసి ఉపయోగించాలి.

పూడిక మట్టిలో పోషకాలు పుష్కలం...

చెరువు పూడిక మట్టిలో సేంద్రియ కర్బనము, నత్రజని, భాస్వరము, పొటాషియం, సూక్ష్మ పోషక పదార్థాలు ఉండడం వల్ల పంట ఆరోగ్యకరంగా పెరిగి అధిక దిగుబడి వస్తుంది. పూడిక మట్టిలో నత్రజని కిలోకు 720 మిల్లీ గ్రాములు, భాస్వరము కిలోకు 320 మిల్లీ గ్రాములు, పొటాషియం కిలోకు 310 మిల్లీ గ్రాములు, ఆర్గానిక్ కార్బన్‌లు కిలోకు 9.1 మిల్లీ గ్రాములు, మైక్రోబియల్ బయోమాన్ కిలోకు 308 మిల్లీ గ్రాములు ఉంటుంది. రైతులు తప్పకుండా పంట పొలాల్లో సారం తెలుసుకునేందుకు భూసార పరీక్షలు చేయించుకోవడం శ్రేయస్కరం.

మినీ భూసార పరీక్ష కేంద్రాలు....

గ్రామాల్లోనే మట్టి పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం మినీ భూసార పరిక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. 75 శాతం ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నది. వీటిని ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు 10వ తరగతి పాసై, 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. ఒక్కో మట్టి నమూనాకు రూ.300 చెల్లించనున్నారు.



పొదుపే మంత్రం



- యాసంగికి సింగూరు నుంచి సాగునీరు
- సింగూరు కింద 37,500 ఎకరాలు, ఘనపురం ఆనయకట్టు కింద 23,125 ఎకరాలకు
- విడుతల వారీగా నీటి విడుదలకు ఏర్పాట్లు
- నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారుల విజ్ఞప్తి
- ఆరుతడి పంటల సాగుమేలని సూచన
- ఘనపురానికి నీటి విడుదల షురూ...

లిఫ్టు యంత్రాలతో సాగుకు సింగూర్ నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

పొదుపుగా వాడుకోవాలి....



ఈ యాసంగిలో సింగూరు ప్రాజెక్టు నుంచి సింగూరు, ఘనపురం ఆయకట్టుకు సాగునీరందించడానికి ఏర్పాట్లు చేశాం. నీటి విడుదల కూడా మొదలైంది. విడుతల వారీగా (వారం విడిచి వారం) పంటలకు నీరు వదులుతాం. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి. నీటిని వృథా చేయడం ద్వారా ఇతరుల పంటలు ఎండుతాయని రైతులు గుర్తించాలి. రైతులంతా ఆరుతడి పంటలు సాగుచేసుకుంటే మంచిది. సింగూరు కింద 2 టీఎంసీలు, ఘనపురానికి 8 విడుతలుగా 2.4 టీఎంసీలు విడుదల చేస్తాం. నీటి విలువను తెలుసుకుని తమ పంటలకు సరిపోయే నీటిని మాత్రమే వాడుకోవాలని రైతులకు ప్రత్యేక విజ్ఞప్తి.

– పద్మారావు, ఎస్ఈ నీటిపారుదల శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా

సంగారెడ్డి, నమస్తేతెలంగాణ ప్రధానప్రతినిధి : రైతుల సంక్షేమమే ధ్యేయంగా సింగూరు ప్రాజెక్టు నుంచి సాగునీరందిస్తున్నది సర్కారు. పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు నుంచి ఈ యాసంగికి అందోల్ నియోజకవర్గంలో 37,500 ఎకరాలకు, మెదక్ జిల్లా ఘనపురం ఆయకట్టు కింద 23,125 ఎకరాలకు సాగునీరందించనున్నారు. అందోల్‌కు బుధవారం ఎమ్మెల్యే బాబూమోహన్ నీటిని విడుదల చేయగా గురువారం ఘనపురానికి 0.35 టీఎంసీల నీటిని విడుదల చేశారు అధికారులు. కాగా వారం విడిచి వారం పంట చేతికందే వరకు నీటి విడుదలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. 29.9 టీఎంసీల సామర్థ్యం కలిగిన సింగూరు ప్రాజెక్టులో ప్రస్తుతం 15 టీఎంసీల వరకు నీరున్నది. ప్రాజెక్టు నుంచి అందోల్ నియోజకవర్గానికి 2 టీఎంసీలు, ఘనపురం ఆయకట్టుకు 2.4 టీఎంసీల కేటాయింపులు ఉన్నాయి. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకుని తమ పంటలను కాపాడుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు కోరుతున్నారు. ఆరుతడి పంటలు సాగుచేసుకోవాలని నీటిపారుదల శాఖ ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్ఈ పద్మారావు కోరారు.

37,500 ఎకరాలకు సాగునీరు...

యాసంగికి సింగూరు ప్రాజెక్టు నుంచి పుల్కల్, అందోల్ మండలాల్లోని 37,500 ఎకరాలకు సాగునీరందించడానికి నీటిపారుదల శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. అందోల్ ఎమ్మెల్యే బాబూమోహన్ బుధవారం ప్రాజెక్టు నుంచి నీటిని ఆయకట్టుకు విడుదల చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది యాసంగిలో ప్రాజెక్టు నుంచి రెండు మండలాల్లో 90 వరకు చెరువులను నింపి అందులోని 40 వేల ఎకరాలకు సాగునీరందించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా దాదాపు అంతే మొత్తంలో నీరు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆయకట్టుకు 2 టీఎంసీల నీటి కేటాయింపు ఉన్నది. ఈ మొత్తం నీటిని పంటల చేతికొచ్చే వరకు విడుతల వారీగా విడుదల చేయనున్నారు. వారం విడిచి వారం నీటిని విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ఆయకట్టు రైతులకు సమాచారం అందించారు. నీరు వృథా కాకుండా చూసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులు రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనపురానికి 2.4 టీఎంసీలు....

సింగూరు ప్రాజెక్టులో ఉన్న కేటాయింపుల ప్రకారం ఈ యాసంగికి ప్రాజెక్టు నుంచి మెదక్ జిల్లాలోని ఘనపురం ఆయకట్టుకు 2.4 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నారు. ఈ నీటి ద్వారా 23,125 ఎకరాలు సాగులోకి రానున్నది.గురువారం ప్రాజెక్టు 6,7 గేట్లు 1.5 మీటర్ల ఎత్తుఎత్తి 0.35 టీఎంసీల నీటిని ఘనపురం ఆనకట్టుకు విడుదల చేశారు. 8 విడుతలుగా మొత్తం 2.4 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నారు. వారం విడిచి వారం నీటిని వదులనున్న నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాల్సి ఉంటుంది. ఉన్న నీటిని వృథాకాకుండా చూసుకోవాల్సిన బాధ్యతపై కూడా రైతులపై ఉన్నది. ఆరుతడి పంటలు వేసుకోవడం ద్వారా కొంత వరకు నీటి వినియోగం తగ్గించుకోవచ్చునని అధికారులు సూచిస్తున్నారు.

సింగూర్ నుంచి ఘనపూర్‌కి నీటి విడుదల

పుల్కల్ : సింగూర్ ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆయకట్టుకు గురువారం నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు 6,7 గేట్ల ద్వారా 0.3 టీఎంసీల నీటిని, జెన్‌కో ద్వారా 1,460 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ బాలగణేశ్ గేట్లకు ప్రత్యేక పూజలు చేసి హైడ్రాలిక్ ద్వారా గేట్లను పైకి ఎత్తి నీటిని విడుదల చేశారు.

ఘనపూర్ ఆయకుట్టుకు ఒప్పందం ప్రకారం సింగూర్ ప్రాజెక్టు నుంచి 4 టీఎంసీల నీటిని విడుదల చేయాలి. అందులో భాగంగా యాసంగికి ఘన్‌పూర్ ఆయకట్టు రైతులకు రెండు టీఎంసీ నీటిని కేటాయించారు. నీటి పారుదల శాఖ సీఎన్‌సీ అధికారుల ఆదేశానుసారం ఘనపూర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేశారు. సింగూర్ ప్రాజెక్టు నీటి విడుదల చేయడం వల్ల ఘనపూర్ ఆయకట్టు కింద యాసంగిలో సాగవుతున్న 20 వేల ఎకరాలకు జీవం పోసినట్లయింది. వరినార్లు వేసుకుని దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు సింగూర్ నీరు విడుదలతో యాసంగి సాగు జోరందుకుంటుంది.

8న డిప్యూటీ స్పీకర్‌చే నీటి విడుదల : ఘణపూర్ ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువలకు ఈనెల 8న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి నీటిని విడుదల చేయనున్నారని నీటిపారుదల శాఖ ఈఈ ఏసయ్య తెలిపారు. 4 టీఎంసీల నీటిని 15 విడతలుగా 0.35 టీఎంసీల చొప్పున యాసంగి సాగుకు అందిస్తామని చెప్పారు. పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా మత్స్యకారులు, గొర్రె కాపర్లు ఉండొద్దని ఆయన సూచించారు.



నిబంధనల ప్రకారమే చెల్లింపులు



రైతును వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్‌డీవో శ్రీనివాస్‌రెడ్డి

అందోల్, నమస్తే తెలంగాణ : జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న రైతులతో సంగారెడ్డి ఆర్‌డీవో శ్రీనివాస్‌రెడ్డి సమావేశమయ్యారు. గురువారం జోగిపేటలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి అందించిన నోటీసులలో ఏమైనా తప్పు, ఒప్పులుంటే, వాటిని సరిచేసేందుకు రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కంది నుంచి నాందేడ్–ఆకోలా 161 జాతీయ రహదారిని నాలుగులైన్లుగా విస్తరించేందుకు కేంద్రం అనుమతినిచ్చిందని, ఈ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ చేయడం జరిగిందన్నారు. రహదారి విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి నోటీసులను అందివ్వడం జరిగిందని, నోటీసులలో ఏమైనా తప్పు, ఒప్పులుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మండల పరిధిలోని అందోల్, సంగుపేట, డాకూర్, ఎర్రారం, రాంసానిపల్లి గ్రామాల శివారుల మీదుగా నాలుగులేన్ల విస్తరణ రహదారి వెళ్తుందన్నారు. ఆయా గ్రామాలకు సంబంధించి 196 మంది రైతులకు గాను 60 ఎకరాల భూమి రహదారి విస్తరణకు అవసరమైనట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. భూములు కోల్పోతున్న వారందరికీ నోటీసులను జారీ చేయడం జరిగిందని, వాటిలో ఏమైనా తప్పులుంటే సవరణ చేసేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీంతో రహదారి విస్తరణలో భూమితో పాటు బోరు మోటర్ కూడా పోతుందని, ప్రభుత్వం పరిహారం అందించడం కంటే కొత్తగా బోరుమోటర్‌ను వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడికి వచ్చిన రైతులు కొందరు తెలిపారు. 2013 జీవో ప్రకారం ప్రభుత్వ పరంగా పరిహారం మాత్రమే వస్తుందని ఆర్‌డీవో తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ పీడీ రెడ్డయ్య, టెక్నికల్ మేనేజర్ ఇందుమతి, ఖుర్షిద్ ఆలీ, తహసీల్దార్ నాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్య, వీఆర్‌వో వినోద్, గంగారాం, నర్సింహులు తదితరులు ఉన్నారు.

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణమే లక్ష్యం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

అందోల్, నమస్తే తెలంగాణ : మండలాన్ని సంపూర్ణ పారిశుధ్య మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులందరూ సహకరించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. గురువారం జోగిపేటలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షురాలు సీహెచ్.విజయలక్ష్మి వెంకటేశం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల స్థాయి వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో శాఖపరమైన అభివృద్ధి పనులను గురించి సభ్యులకు తెలియజేశారు. మండలంలో ఐహెచ్‌హెచ్‌ఎల్ పథకం కింద 64 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, వందశాతం పూర్తిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. జిల్లాలోనే ఉత్తమ మండలంగా గుర్తింపు వచ్చే విధంగా తీసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. గ్రామాల్లో రేషన్ బియ్యం సక్రమంగా అందించడం లేదని, ఆన్‌లైన్ పనిచేయడం లేదని, వేలిముద్రలు సరిగ్గా రావడం లేదని అన్నాసాగర్ సర్పంచ్ రాములు, డాకూర్ ఎంపీటీసీ సభ్యుడు రమేశ్ గౌడ్‌లు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ నెల 15వ తేదీ తరువాత ఎలాంటి సమస్యలు ఉండవని తహసీల్దార్ నాగేశ్వరరావు తెలిపారు. సమావేశంలో వైస్.ఎంపీపీ రమేశ్, జడ్పీటీసీ శ్యామమ్మ భూమయ్య, ఏంఈవో కృష్ణ, డాక్టర్ నృపేన్ చక్రవర్తి, సర్పంచ్‌లు రాములు, నర్సింహులు, రజిత శ్రీనివాస్ రెడ్డి, నాగమణి, మాణమ్మ, బీరప్ప, ఎంపీటీసీలు రమేశ్ గౌడ్, సంగీత, కాళీదాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM	గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM	రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM	

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM

సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్	కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్	శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల	శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం	

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15

శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30	సినీప్లానెట్ - కొంపల్లి 1.30
M CUBE - అత్తాపూర్ 1.30	సినీటౌన్ - మియాపూర్ 9.15
	ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 5.45, 9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00	పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM	సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM	సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM	రాధిక- కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM	పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM	టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM	సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM	M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM	బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM	విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM	జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM	మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM	షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM			సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM	శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
			మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45	ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
				ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్

దేవి - జనగాం

రామకృష్ణ - షాద్‌నగర్

నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్ర

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ -నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15		విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15		అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

నర్సాపూర్

ntnews.com ntmedak.com

యాసంగి సాగుకు సన్నద్ధం


నారుమడులు



ట్రాక్టర్‌తో దుక్కులను సిద్ధం చేస్తూ..

చిలిపిచెడ్: ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్లుగా సింగూర్ నుంచి ఘణపురం విడుదల చేసే నీటిపై మండల రైతులు వానాకాలం, యాసంగి సీజన్‌లో రెండు పంటలు పండిస్తున్నారు. ఈ యాసంగి సీజన్‌లో వరిసాగు పనుల్లో మండల రైతులు నిమగ్నమయ్యారు. రెండేళ్లుగా వానలు లేక మండలంలోని మంజీరా పరివాహక గ్రామాలు అజ్జమర్రి, గంగారం, బండపోతుగల్, ఫైజాబాద్, చిలిపిచెడ్, చండూర్, చిట్కుల్‌లలో రైతులు పంటలకు దూరంగా ఉన్నారు. బోర్ల కింద మాత్రమే పంటలు సాగుచేసిన రైతులకు పంట దిగుబడి తగ్గి పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఏర్పడింది. ఈ యేడు కురిసిన భారీ వర్షాలకు తోడు సింగూర్ నుంచి ఘనపూర్ ఆయకట్టకు వచ్చిన వరద నీటితో నది పొడువునా ఉన్న మడుగులు జలకళ సంతరించుకున్నాయి. దీంతో యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరందే పరిస్థితి ఏర్పడింది. రైతులు గ్రామాల్లో సాగు కోసం ఇప్పటికే వరినారు పోసి దుక్కి దున్నే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో చండూర్, అజ్జమర్రి, ఫైజాబాద్‌లో వరినాట్లు ముమ్మరంగా మొదలయ్యాయి.


చండూర్‌లో నాటుకు నారును సిద్ధం చేస్తున్న కూలీలు

సూర్యానాయక్ కుటుంబానికి

ఎమ్మెల్యే పరామర్శ


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కౌడిపల్లి: మనంతాయిపల్లి తండాకు చెందిన సూర్యానాయక్(86) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. కౌడిపల్లి మండలంలోని భుజురంపేట పంచాయతీలోని మనంతాయిపల్లి తండాకు చెందిన సూర్యానాయక్ టీఆర్ఎస్‌లో ముఖ్యనేతగా పని చేస్తున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సూర్యానాయక్ బుధవారం రాత్రి ఇంటి వద్దే కన్నుమూశారు. గురువారం ఉదయం మనంతాయిపల్లిలో జరిగిన అంత్యక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ చిలుముల పద్మానరసింహారెడ్డి, నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ హంసీబాయి, పార్టీ మండల అధ్యక్షుడు కాలేరు శివాంజనేయులు, మాజీ జడ్పీటీసీ సార రామాగౌడ్, స్థానిక సర్పంచ్ నాయికోటి లింగం పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

సోమక్కపేటలో ఎన్‌సీడీ క్యాంపు


వృద్ధులను పరీక్షిస్తున్న ఏఎన్‌ఎంలు

చిలిపిచెడ్ : సంపూర్ణ ఆరోగ్యం అందరి హక్కుగా భావించాలని ఉమ్మడి మండల ఏఎన్‌ఎం సూపర్‌వైజర్ మార్త అన్నారు. గురువారం మండల పరిధిలోని సోమక్కపేటలో 30 నుంచి 60 యేండ్ల ఉన్న వారికి అసంక్రమిత వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్, మధుమేహం, బీపీ, పక్షపాతం, గుండె సంబంధిత వ్యాధుల నివారణపై గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఏఎన్‌ఎంలు ఆ వయస్సులో ఉన్న ప్రజలకు ఈ వ్యాధులపై పరీక్షలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెస్త లక్ష్మణ్, ఉప సర్పంచ్ దుర్గయ్య, ఏఎన్‌ఎంలు అనిత, మాధురి, పెంటమ్మ, పద్మ, పార్వతమ్మ, శ్రీలత, ఆశవర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థి సంఘం

మండల అధ్యక్షుడిగా లక్ష్మణ్‌నాయక్

కౌడిపల్లి: గిరిజన విద్యార్థి విభాగం కౌడిపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా లక్ష్మణ్‌నాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్ కుమార్ నాయక్ పేర్కొన్నారు. గురువారం కౌడిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కమిటీలో మండల శాఖ కార్యవర్గ సభ్యులుగా శంకర్, గేమ్‌సింగ్, రాములు, శ్రీనివాస్, జగన్‌లను నియమించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.


లక్ష్మణ్‌నాయక్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న వినోద్‌కుమార్

విద్యార్థులు లక్ష్యం వైపు సాగాలి


పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేస్తున్న నవీన్‌కాంత్ కుటుంబసభ్యులు

నర్సాపూర్,నమస్తేతెలంగాణ: విద్యార్థులు లక్ష్యం వైపు సాగాలని టీఆర్ఎస్ జిల్లా నాయకుడు అశోక్ గౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణానికి చెందిన మ్యాదరి నవీన్‌కాంత్ గుజరాత్ రాష్ట్రంలో నెవిలో ఉద్యోగం చేస్తూ మృతి చెందాడు. ఆయన జ్ఞాపకార్థం నవీన్ కాంత్ తల్లిదండ్రులు మ్యాదరి నాగలక్ష్మి, యాదగిరిలు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్‌లను అశోక్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షాప్యాడ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జయశ్రీ, ఉపాధ్యాయులు శోభారాణి, కీర్తిచంద్ర, బీరైనా, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు రవీందర్‌గౌడ్, రాకేశ్‌గౌడ్, సురేశ్ ఉన్నారు.

రాంపూర్‌లో పోలీసుల పల్లెనిద్ర

కొల్చారం: ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు ప్రజలతో మమేకవుతున్నారు. గ్రామ గ్రామాన పల్లెనిద్ర, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలతో జనంతో కలిసిపోతున్నారు. మండల పరిధిలోని రాంపూర్‌లో బుధవారం రాత్రి ఎస్సై పెంటయ్య పల్లెనిద్రలో భాగంగా సిబ్బందితో వెళ్లారు. గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టేందుకు గ్రామ గస్తీ దళాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, పోలీసు సిబ్బంది మహేందర్, తుకారాం, లక్ష్మాగౌడ్, అశ్వక్, నర్సింహులుగౌడ్, శంకర్, జనార్ధన్, రఘుపతితో పాటు గ్రామ టీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు.




టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



చిలిపిచెడ్: చిలిపిచెడ్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ 2018 క్యాలెండర్‌ను టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్, ప్రధానకార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, స్వప్న, నర్సింహారెడ్డి, కనకయ్య, మాల్లారెడ్డి, రవిబాబు, లక్ష్మీనారాయణ, సత్యవతి, నాగరాణి పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ సంఘాల పనితీరు అభినందనీయం'

కౌడిపల్లి: టీపీఆర్‌టీయూ కౌడిపల్లి, చిలిపిచెడ్ మండలాలకు చెందిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఎంపీపీ చిలుముల పద్మానరసింహారెడ్డి ప్రారంభించారు. గురువారం కౌడిపల్లిలోని మండల వనరుల కేంద్రం ఆవరణలో క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఎంపీపీ విలేకరులతో మాట్లాడుతూ ఆయా ఉపాధ్యాయ సంఘాల పనితీరును అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో చంద్రశేఖర్, టీపీఆర్‌టీయూ సంఘాల ఉమ్మడి మండల నేతలు ప్రభురెడ్డి, సందీప్‌రెడ్డి, శ్రీనివాస్, ఫరీద్, కృష్ణప్రసాద్, శంకర్ పాల్గొన్నారు.



(Dwaraka) https://t.me/telugudailynews

షేడ్‌నెట్ కూరగాయల నారుతో అధిక దిగుబడి

నాణ్యమైన కూరగాయల మొక్కల పెంపకంలో గుమ్మడిదల రైతులు

గుమ్మడిదల : షేడ్‌నెట్‌లో కూరగాయల నారు పెంపకం ద్వారా మంచి దిగుబడి సాధించడమే కాకుండా రైతులకు లాభాల వైపు తీసుకుపోతు న్నాయి. వానాకాలం, యాసంగి సీజన్లో రైతులు తా ము సాగు చేసుకునే కూరగాయల నారును షేడ్‌నెట్‌లో పెంచిన అనంతరం తమ పంట పొలాల్లో నాటుకుంటున్నారు. దీని ద్వారా మం చి రాబడి వస్తుందని గుమ్మడిదల రైతులు పే ర్కొంటున్నారు. జిల్లాలోనే గుమ్మడిదల, అనం తారం, కొత్తపల్లి, నల్లవల్లి, రాంరెడ్డి బావి, వీరా రెడ్డిపల్లి, నాగిరెడ్డిగూడెం, కానుకుంట గ్రామా ల్లో రైతులు కూరగాయల పంటలను పండించు టలో మంచి నైపుణ్యం పొందారు. సాధారణం గా కూరగాయల నారు పెంచడానికి పొలంలో దుక్కిలుచేసుకుని అందులో వివిధ రకాల కూర గాయల విత్తనాలు వేసి నారును సిద్ధం చేస్తారు. దీని వల్ల వానాకాలం సీజన్‌లో వానలకు, చలి కాలంలో చలికి విత్తనాలమడి విత్తనాలు సరిగా మొలకెత్తవు. మొలకెత్తిన నారు దశలో సరైన ఎరువులు, భూసారం సరిగా లేక పూతకాత దశలో సరైన పంట లేక కాయక రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. దీంతో ఇక్కడి రైతులు షేడ్‌నెట్ ద్వారా కూరగాయల నారు పెంచుతు న్నారు. నాణ్యమైన నారు పెంచడంలో షేడ్‌నెట్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దీంతో రైతులు ఏ కూరగాయల నారు కావలసిన కూర గాయల నారును షేడ్‌నెట్ యజమానుల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నా రు. దీని వల్ల నాణ్య మైన కూరగాయల నారు పొందడమే కాకుం డా పొందిన నారును సాగు చేసుకోవడం వల్ల మంచి దిగుబడి వస్తుందని ఇక్కడి రైతులు పేర్కొంటున్నారు. షేడ్‌నెట్‌లో నారు వల్ల నాణ్య మైన నారు పొందడమే కాకుండా విత్తన శుద్ధి చేసిన విత్తనాలతో నారు పెంచడంతో పూతకాత దశలో తెగుళ్లు సోకే ప్రమాదం చాల తక్కువ. విత్తనాలు వృథా కాకుండా నాణ్యమైన భూసారంలో ట్రేలలోని గళ్లలో విత్తనాలు వేసి పెంచడం ద్వారా వందశాతం మొలకెత్తు తాయి. ఉద్యానవనశాఖ అధికారుల సూచనల మేరకు షేడ్‌నెట్ ద్వారా కూరగాయల నారు తయారు చేసు కోవడం వల్ల రైతులకు మంచి లాభాలు కలుగుతాయని రైతులం దరూ షేడ్‌నెట్ ద్వారా నారును తయారు చేసుకుని పంటలను సాగు చేసుకుంటున్నారు. షేడ్ నెట్ ద్వారా పెంచిన నారు మొక్కలను ఒక్క మొక్కకు రూపాయి చొప్పున రైతులు షేడ్ నెట్ యజమానులకు చెల్లిస్తున్నారు. విత్తనాల కోసం బారులు తీరడం, కాలం వృథా చేసుకో వడం వంటి సమస్యలు లేకుండా నేరుగా షెడ్ నెట్ ద్వారా వివిధ రకాల కూరగాయల నారును పొంది మంచి దిగుబడి తీస్తున్నారు ఇక్కడి రైతులు.


షేడ్‌నెట్‌లో పెంచుతున్న కూరగాయల నారు

షేడ్‌నెట్ ద్వారా నారు మంచి దిగుబడికి తీయవచ్చు



షేడ్‌నెట్ ద్వారా కూరగాయల నారు నాటుకుంటే మంచి దిగుబడి సాధించవచ్చు. తెగుళ్లు సోకే అవకాశం ఉండదు. సాధారణంగా నారుమడిని తయారు చేసుకోవడం వల్ల కొన్ని సంద ర్భా ల్లో విత్తనాలు విత్తుకోక నష్టపోయే ప్రమాదం ఉంది. చలికి విత్తనాలు మొలకెత్తవు. అదే షేడ్‌నెట్ ద్వారా కూరగాయల నారు తయారు చేసుకోవడం వల్ల నాణ్యమైన నారుతో పాటు విత్తనాలు వృథా కావు. నారు దశలో అన్ని సోషకాలతో నారు తయారు కావ డం వల్ల కాత పూత బాగా కాసి మంచి దిగుబడి సాధించవచ్చు. షేడ్‌నెట్ వేసుకోవడానికి రైతులకు సబ్సిడీలు ఇస్తున్నాం. వివ రాలకు ఉద్యానవనశాఖ అధికారులకును సంప్రదించాలి. **– శైలజ, ఉద్యానవనశాఖ అధికారి పటాన్‌చెరు**


షేడ్‌నెట్ నారుతో తెగుళ్లు సోకవు



షేడ్‌నెట్ నారుతో కూరగాయలను సాగు చేసుకోవడం వల్ల తెగుళ్లు సోకవు, మంచి దిగుబడి సాధించవచ్చు. కాతపూత బాగా కాస్తుంది. రైతులు నష్ట పోకుండా ఉంటుంది. నాణ్యమైన నారుతో మంచి దిగుబడి సాధించవచ్చు. షేడ్‌నెట్ ద్వారా నారు రైతులకు ప్రయోజనకరంగా ఉటుంది. మంచి లాభాలు పొంద వచ్చు. ప్రభు త్వం షేడ్‌నెట్ ద్వారా నారు పొందే విధంగా చేయాలి. దీని వల్ల రైతు లకు మంచి ప్రయోజనం కలుగుతుంది. **– శ్రీనివాస్‌రెడ్డి, రైతు, గుమ్మడిదల**

ఇరువర్గాల ఘర్షణ-ముగ్గురికి గాయాలు







రామాయంపేట: ఇరువర్గాల ఘర్షణలో ముగ్గురికి గాయాలైన సంఘటన అక్కన్నపేటలో గురు వారం వ్యవసాయం పొలం వద్ద జరిగింది. బాధిత కుటుం బాల కథనం ప్రకారం గ్రామా నికి చెందిన జాల బాలయ్య,యాదగిరి,మల్లవ్వలతో పాటు అదే గ్రామానికి చెందిన సిద్దిరాములు,నర్సింహులు కుటుంబాలు ఘర్షణ పడ్డాయి.తమకు చెందిన భూమి విషయంలో గత దశాబ్దాల కాలంగా వివాదం కొనసాగుతుంది.ఒకే భూమిని తనదేనంటూ ఇరువర్గాలు ఘర్షణ పడుతున్నాయి.ఇందులో భాగంగానే గురువారం ఇరువర్గాలు భూమివద్దకు వెళ్లి ఒకరికొకరు దూషించుకున్నారు. ఈ సంఘటనలో ముగ్గురు వ్యక్తులు బాలయ్య,యాదగిరి,మల్లవ్వలకు గాయాల య్యాయి.విషయం తెలుసుకున్న రామాయంపేట ఎస్ఐ నాగార్జునగౌడ్ ఘటనా స్థలికి వెళ్లి గాయాలైన వారిని రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు 108లో తరలించి చికిత్సలను నిర్వహిస్తున్నారు.భూవివాదం కోర్టు పరిధిలో ఉన్నందున వివరాలను సేకరిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వారికి జరిమానా,జైలు

మెదక్, నమస్తే తెలంగాణ : డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ నలుగురికి మెదక్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ అన్నపూర్ణశ్రీ గురువారం జరిమానాలతో పాటు జైలు శిక్ష విధించారు. ఈ నెల 1, 2, 3వ తేదీల్లో పోలీసుల తని ఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ వారిపై కేసులు నమోదుచేసి మొబైల్ కోర్టుకు తరలించగా... కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రానికి చెందిన చాకలి రవికి రూ.1000 జరిమానా, మూడు రోజుల జైలు శిక్ష, హవేళీఘనపూర్ మండలం రాజ్‌పేట తండాకు చెందిన దారవత్ పుర్యాకు వెయ్యి రూపాయల జరిమానా, మెదక్ మండలం మల్కాపూర్ తండాకు చెందిన దారావత్ పంతులుకు వెయ్యి రూపాయల జరిమానా, ఒక్కరోజు జైలు శిక్ష, మెదక్ పట్టణం నవాబుపేట వీధికి చెందిన క్రాంతి కిరణ్‌కు రూ. వెయ్యి జరిమానా, ఒక్క రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

చేగుంట: చేగుంట శ్రీకృష్ణవేణి పాఠ శాల, రెడ్‌క్రాస్ వారి సౌజన్యంతో నిర్వహిం చిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 122 మందికి పరీక్షలు నిర్వహించామని పాఠ శాల ప్రిన్సిపాల్ డి లింగమూర్తి,రెడ్‌క్రాస్ డైరెక్టర్ మల్లారెడ్డి, సర్పంచ్ జోగు కిష్ట య్యలు తెలిపారు. పుష్పగిరి కంటి దవా ఖాన రోటరిక్లబ్ మేడ్చల్ వారి సహకా రంతో ఈ పరీక్షలు నిర్వహించారు. 54 మందికి కంటి అద్దాలు అవసరమని,11 మందికి శస్త్రచికిత్సలకు హైదరాబాద్ పంపించామన్ని వారు పేర్కొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

చేగుంట : పశువులకు గాలి కుంటు వ్యాధిటీకాలు తప్పనిస రిగా వేయించాలని జిల్లా పశువై ద్యాధికారి అశోక్‌కుమార్ పేర్కొ న్నారు.మక్కరాజిపేటలో చేగుంట పశువైద్యాధికారి శ్రీని వాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన ఉచిత పశువైద్యశిబిరంలో పశువులకు గాలికుంటు వ్యాధిటీ కాలను వేశారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ పశువులకు వ్యాధులు సోకకుండ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. గ్రామంలో ఏర్పాటుచేసే వైద్యశిబిరానికి సహక రించి టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చేగుంట పశువైద్యధికారి శ్రీనివాస్, సిబ్బంది సుప్రియ,గోపాల్ తదితరులున్నారు.


టీకాలు వేస్తున్న జిల్లా పశువైద్యధికారి అశోక్‌కుమార్

స్వయం ఉపాధికి సబ్సిడీ నిధులు మంజూరు

సంగారెడ్డి చౌరస్తా : జిల్లాలో స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ద్వారా సబ్సిడీ నిధులు మంజూరు అయినట్లు జిల్లా వెనుకబడిన తరగ తుల శాఖ అధికారి బి కేశరాం తెలిపారు. గురు వారం కలెక్టరేట్‌లో నిర్వహించిన బ్యాంకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువ తకు సహకరించి వారి అభివృద్ధికి దోహదపడాల ని కోరారు. 2015-16ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ శాఖ ద్వారా ఎంపికైన 337 మంది లబ్ధిదారులకు సంబంధిత బ్యాంకు ఖాతా లలో డిసెంబరు చివరి వారంలో నిధులు జమ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ నెల 20లో గా లబ్ధిదారుల యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని సంబంధిత బ్యాంకు కో ఆర్డినేటర్లకు, మండల అభివృద్ధి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరా రు. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ జిల్లాలో ఎంపికైన లబ్ధిదారుల యూనిట్లు అన్నింటిని గ్రౌండ్ చేసి వాటికి సంబం ధించిన యూసీలు, యూనిట్ ఫొటోలను సంబం ధిత కార్యాలయానికి అందజేయాలని సూచించా రు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికా రులు, బ్యాంకు కోఆర్డినేటర్లు, ఆయా బ్యాంకుల అధికారులు జగదీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

పటాన్‌చెరు రూరల్, నమస్తేతెలంగాణ : పాశమైలారం పారిశ్రామికవాడలోని ఓ ప్రము ఖ ఫార్మా పరిశ్రమలో ట్రాక్టర్ డ్రైవర్ రక్తం కక్కుకుని మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్తంగి గ్రామ పరిధిలో నివసిస్తున్న మోహ న్‌రెడ్డి (45) అనే వ్యక్తి కాంట్రాక్ట్ ట్రాక్టర్ డ్రైవ ర్‌గా పనిచేస్తున్నాడు. కాగా గురువారం ఉద యం షిఫ్టుకు పరిశ్రమకు వెళ్లిన మోహన్‌రెడ్డి పరిశ్రమ లోపల ఆకస్మాత్తుగా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. పరిశ్రమలోనే రక్తంతో కూడిన వాంతులు చేసుకున్నాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో పరిశ్రమ యాజమాన్యం అంబు లెన్స్‌లో దవాఖానకు తరలించారు. దవాఖాన వారు మోహన్‌రెడ్డి మార్గమధ్యలోనే మృతిచెం దిన్నట్లు నిర్ధారించారు. మృతుడి కుటుంబస భ్యులు పరిశ్రమలో విషవాయువులు పెంచ డంతోనే ఈ దారుణం జరిగిందని ఆరోపిస్తు న్నారు. మృతుడి కుటుంబాన్ని పటాన్‌చెరు జడ్పీటీసీ, లక్డారం ఉపసర్పంచ్, బీజేపీ యువ మోర్చ నాయకుడు బాబుల్‌రెడ్డిలు మోహన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి పరి శ్రమ యాజమాన్యం మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

INOX LIVE the MOVIE



NOW SHOWING





5th - 11th January, 2018 HYDERABAD

KACHIGUDA (MP MALL)

INSIDIOUS:THE LAST KEY (ENGLISH) (A) 10:40am, 10:30pm, 2:50pm, 7:25pm

PITCH PERFECT 3 (ENGLISH) (U/A) 11:05am, 8:00pm

TIGER ZINDA HAI (HINDI) (U/A) 10:10am, 11:35pm, 12:55pm, 4:30pm, 7:15pm, 9:40pm, 10:00pm

MCA (MIDDLE CLASS ABBAI) (TELUGU) (U/A) 1:25pm, 4:20pm, 7:00pm

HELLO (TELUGU) (U) 1:10pm

AMAZON ADVENTURE (HINDI) (U/A) 5:10pm

JUMANJI:WELCOME TO THE JUNGLE (3D ENGLISH) (U/A) 11:20am, 1:55pm, 7:45pm, 10:20pm

OKKA KSHANAM (TELUGU) (U) 4:10pm, 10:10pm

YE RE YE RE PAISA (MARATHI) (U/A) 4:00pm

GVK ONE, BANJARA HILLS

ALL THE MONEY IN THE WORLD (ENGLISH) (U/A) 10:20am, 10:40pm, 4:25pm

INSIDIOUS:THE LAST KEY (ENGLISH) (A) 11:35am, 2:15pm, 8:10pm, 11:00pm

PITCH PERFECT 3 (ENGLISH) (U/A) 8:30pm, 2:30pm

JUMANJI:WELCOME TO THE JUNGLE (3D ENGLISH) (U/A) 10:40am, 1:20pm, 4:50pm, 7:20pm, 10:50pm

OKKA KSHANAM (TELUGU) (U) 11:00am, 4:45pm, 10:10pm

TIGER ZINDA HAI (HINDI) (U/A) 11:10am, 1:10pm, 1:55pm, 4:00pm, 7:30pm, 10:00pm

MCA (MIDDLE CLASS ABBAI) (TELUGU) (U/A) 5:10pm, 8:00pm, 10:10pm

HELLO (TELUGU) (U) 11:15am, 7:15pm

THE STAR WARS VIII:THE LAST JEDI (3D ENGLISH) (U/A) 5:20pm

WONDER (ENGLISH) (U) 2:40pm

INSIGNIA INOX's signature EXPERIENCE

Book Tickets www.inoxmovies.com Follow Us

Programming is subject to change without prior notice. Please carry age proof for an adult movie.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

స్కీం వర్కర్ల సమ్మెను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహేందర్‌రెడ్డి

మనోహరాబాద్: వివిధ స్కీంల్లో పని చేస్తున్న వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న నిర్వహించ తలపెట్టిన స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మహేందర్‌రెడ్డి కోరారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో గురువారం ఆయన విలేక రులతో మాట్లాడుతూ... అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశ, సర్వశిక్ష అభియాన్, ఫీల్డ్ అసిస్టెంట్, ఐకేపీ వీఏవోలతో పాటు చాలా మంది వివిధ స్కీంల్లో వర్కర్లుగా పని చేస్తున్నారన్నారు. వారికి కార్మిక చట్టాలు, సౌకర్యాలు అమలు కావడం లేదన్నారు. స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు దేశవ్యాప్తంగా ఈ నెల 17 న స్కీంవర్కర్ల సమ్మెను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి శుక్రవారం మెదక్‌లో నిర్వహించే కేవల్ కిషన్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్కీంవర్కర్లు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూఈఈయూ జిల్లా అధ్యక్షుడు స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులు, డివిజన్ ఉపాధ్యక్షుడు ఎం రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో రూ.20,865 రికవరీకి ఆదేశాలు



ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న అధికారులు

కొల్చారం: కొల్చారం మండలంలో గురువారం జరిగిన 10వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీలో దుర్వినియోగమైన రూ.20,865 రికవరీకి ప్రజాదర్బార్‌లో తీర్మానించారు. ఏపీడీలు దశరథ్, వసంత సుగుణ, జిల్లా విజిలెన్స్ అధికారి సంపత్‌ల నేతృత్వంలో ప్రజాదర్బార్ గురువారం మండల కాంప్లెక్స్‌లో జరిగింది. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 1.09.2016 నుంచి 30.09.2017 వరకు జరిగిన పనులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. మొత్తం 7525 జాబ్ కార్డులుండగా కూలీలకు రూ.3,91, 30,158లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.6,28, 401లు చెల్లింపు జరిగింది. ఎస్‌ఆర్‌పీ అజయ్ నేతృత్వంలో డీఆర్‌పీలు గత వారం రోజులుగా కూలీల దగ్గరికి వెళ్లి విచారణ చేసి గత నెల 30,31 తేదీల్లో ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. వీటిని సమీక్షించేందుకు గురువారం ప్రజాదర్బార్ ఎంపీడీవో వామనరావు అధ్యక్షతన జరుగింది. మొత్తం పనులను సమీక్షించగా, మస్టర్‌రోల్‌లో కొట్టివేతలు వంటి చిన్న చిన్న తప్పులు మినహా అవకతవకలు వెలుగులోకి రాలేదు. కాగా రూ. 20,865లు ఒకరికి చెల్లించాల్సి ఉండగా, ఇతరులకు చెల్లింపు చేసినందుకు గానూ సిబ్బంది నుంచి రికవరీకి ఆదేశించారు. అలాగే తప్పులు చేసినందుకు గానూ సిబ్బందికి రూ.3300 ఫైన్ విధించారు. డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొమ్ముల యాదాగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నీరుడి లక్ష్మయ్య, మల్లేశం యాదవ్, భానూప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

పాత కేసుల్లో నిందితుల బైండోవర్



తహసీల్దార్ ముందు బైండోవర్ చూపుతున్న దృశ్యం

తూప్రాన్, నమస్తేతెలంగాణ: సారా విక్రయిస్తూ నమోదైన పాత కేసుల్లో నేరస్తులుగా ఉన్న 12 మందిని తహసీల్దార్ నజీబ్ హమ్మద్ ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ శాఖ ఎస్ఐ పోతారెడ్డి తెలిపారు. తూప్రాన్‌లోని ఆయా గ్రామాల నుంచి 9 మందిని మనోహరాబాద్ మండలం నుంచి ముగ్గురిని మొత్తం 12 మందిని బెండోవర్ చేశామన్నారు. తూప్రాన్ తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసిన వారిలో ముగ్గురు మహిళలు కూడా ఉన్నట్లు ఆయన వివరించారు.

టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్‌గా హరిప్రసాద్

చేగుంట : టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన కన్వీనర్‌గా హరిప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు రాష్ట్రకార్యదర్శి లద్దేనర్సింహులు,జిల్లా అధ్యక్షుడు పుర్ర ప్రభాకర్‌లు గురువారం తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా సమావేశంలో చేగుంట మండలం పోతాన్‌పల్లి గ్రామానికి చెందిన బాలసాయి హరిప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. హరిప్రసాద్ జిల్లా యువసేన కన్వీనర్‌గా ఎంపికకు కృషిచేసిన రాష్ట్రనాయకులు ఎర్రయాదగిరి,మైలరాం రామచంద్రం. కొల్పులస్వామి, బాల్‌నర్సింహులకు కృతజ్ఞతలను తెలిపారు. తమపై నమ్మకం ఉంచి జిల్లాయువసేనా కార్యవర్గంలో చోటు కల్పించిన నాకు సంఘం అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని హరిప్రసాద్ తెలిపారు.

SUPER HIT... విజయవంతమైన 3వ వారం




శాంతి 70 MM A/C నారాయణగూడ 11.15, 2.15, 6.00, 9.00 PM
అర్జున్ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
లక్ష్మీకళ- మూసాపేట్ 11.15, 2.45, 6.15, 9.45
జిపిఆర్-కూకట్‌పల్లి 11.00, 1.50, 4.50, 7.40 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 1.50, 4.50, 7.45 PM
M CUBE - అత్తాపూర్ 1.50, 7.50
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.00, 9.00
రాధిక- కాప్రా 1.50, 7.40
ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.30, 1.10, 8.10, 10.45 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.40, 7.40, 10.15 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.15, 2.15, 6.15, 9.15
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 2.20, 8.00
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 1.40, 7.30
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.30, 7.40
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.30
పివిఆర్ - బంజారాహిల్స్ 1.50
పివిఆర్ -పంజాగుట్ట 1.40,10.30
పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్ 12.00, 8.10
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 11.20, 8.10, 10.50 PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.30, 4.20
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.30, 4.20
మంత్రామాల్ -అత్తాపూర్ 4.00, 10.40
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 4.30, 10.15
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00 PM, 4.30PM
సినీటౌన్ - మియాపూర్ 6.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15PM
టివోళి -సికింద్రాబాద్ 4.45,10.20
రాజధాని కాంప్లెక్స్ -దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ -మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
స్వప్న కాంప్లెక్స్ -కాటేదాన్ 2.15 PM, 6.00PM
SVC మహాలక్ష్మి- కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00
మరియు మీ అభిమాన థియేటర్లలో... GLOBAL CINEMAS LLP

నేడే బ్రహ్మాండమైన విడుదల



తెలుగు వర్షన్‌లో
శ్రీమయూరి 70ఎంఎం- ఏ/సి కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15PM
ఇంగ్లీష్ వర్షన్‌లో
తారకరామ 70ఎంఎం- ఏ/సి కాచిగూడ 11.15, 2.15, 6.00, 9.00PM
ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.45,3.45,5.55
ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.35,2.15,8.10,11.00
మంత్రామాల్ -అత్తాపూర్ 12.15,5.10,10.50
CCPL-మల్కాజ్‌గిరి 12.15,4.35,10.25PM
మంజీరామాల్-కూకట్‌పల్లి 12.15, 4.45, 10.50PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 12.10,2.30,10.40PM
టివోళి -సికింద్రాబాద్ 11.45AM, 5.15PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 5.00, 10.00
లక్ష్మీకళ సినీప్రైడ్ -మూసాపేట్ 11.30 & 6.15 PM
Large screen ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 12.30 & 11.15 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 10.40, 2.50, 7.25,10.30
సినీ స్క్వేర్ - ఉప్పల్ 11.00,1.45, 7.40PM
విజయలక్ష్మి -ఎల్.బి.నగర్ 11.00 & 7.45 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 1.30, 10.50PM
పివిఆర్ ఇనార్బిట్‌మాల్-మాదాపూర్ 10.50,5.00,10.10PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 11.50, 5.50, 8.20, 11.00
పివిఆర్ -పంజాగుట్ట 11.00, 5.30, 8.00
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 2.30 & 10.10 PM
టివోళి -సికింద్రాబాద్ 10.15PM
జిపిఆర్-కూకట్‌పల్లి 1.30 & 7.30PM
రాధిక- కాప్రా 4.25 & 10.15 PM
M CUBE - అత్తాపూర్ 11.00, 4.35, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 10.50, 4.35, 7.50 PM
సినీటౌన్ - మియాపూర్ 11.00AM, 6.00 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఉషాప్రసాద్ - నిజామాబాద్
హిందీ వర్షన్‌లో
వెంకటరమణ మెగాప్లెక్స్ కాచిగూడ 11.30, 2.30, 6.00, 9.15
MOVIE DYNAMIX RELEASE CONTACT : 9885862211/9849717862

నేడే బ్రహ్మాండమైన విడుదల



తెలుగు వర్షన్‌లో
సంధ్య 70ఎంఎం- ఏ/సి ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00PM
సాయిపూజ 70 ఎంఎం - సూరారం 11.00, 2.00, 6.00, 9.00
సినీప్లానెట్ - కొంపల్లి 10.40, 4.40
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.50 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 4.25
సాయికృష్ణ - కరీంనగర్
లలిత - నిజామాబాద్
నర్తకి - ఖమ్మం
వెంకటేశ్వర - నల్గొండ
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శాంతి - పాల్వంచ
పూర్ణ - కొత్తగూడెం
తిరుమల - సూర్యాపేట
గోపాలకృష్ణ - భద్రాచలం
భవాని - కొత్తకోట
రంగ - వనపర్తి
నటరాజ్ - సిరిసిల్ల
కృష్ణప్రియ - కోదాడ
హిందీ వర్షన్‌లో
సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30, 2.30, 6.00, 9.15
మెట్రో 70 ఎంఎం - బహదూర్‌పుర 11.30, 2.30, 6.00, 9.00
యాకుత్‌మహల్ డీలక్స్ - యాకుత్‌పుర 12.00, 3.00, 6.30, 9.30
పివిఆర్ -పంజాగుట్ట 4.15
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.40
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 4.55
M CUBE - అత్తాపూర్ 10.45,10.15
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.15
మంత్రామాల్ -అత్తాపూర్ 2.25
సినీటౌన్ - మియాపూర్ 2.15
టివోళి - సికింద్రాబాద్ 11.00
E4 ENTERTAINMENT THROUGH KFC ENTERTAINMENTS

తూప్రాన్

ntnews.com ntmedak.com

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రామాయంపేట: ఎస్టీవో ఎండీ శాబుద్దీన్, జిల్లా కార్యదర్శి రామ చెంద్రారెడ్డిల చేతుల మీదుగా రామాయంపేటలో టీపీటీఎఫ్ క్యా లెండర్‌తో పాటు డైరీని ఆవిష్కరించారు. గురువారం మండల వనరుల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ ఆవి ష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామాయం పేట,నిజాంపేట మండలాల టీపీటీఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు వెంక టస్వామి, రాజయ్య, రమేశ్,రవీందర్,జిల్లా కౌన్సిలర్లు సురేందర్, శ్రీనివాస్,యాదగిరి, రవికుమార్, సుధాకర్, గణ్య, శ్రీనివాస్, శారద,ఇందిరా,జ్యోతి,స్వరూపారాణి తదితరులున్నారు.

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



వేపపిండి బస్తాలను రైతులకు అందజేస్తున్న వ్యవసాయ అధికారులు



విత్తనశుద్ధిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చేగుంట: సేంద్రియ ఎరువులతోనే అధికదిగుబడి పొందవచ్చని వ్యవసాయ అధికారి చైతన్య పేర్కొన్నారు. అనంతసాగర్‌లో సేంద్రియ ఎరువులైన వేపపిండి బస్తాలను రైతులకు అందజేశారు. వరినారుకు సంబంధించిన విత్తనశుద్ధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ స్థానికంగా లభ్యమయ్యే సేంద్రియ ఎరువులు వాడుకోవడంవల్ల పంటదిగుబడి అధికంగా రావడంతో పాటు, పంటకు ఏలాంటి నష్టం వాటిల్లదన్నారు. ఆకుల కశాయాలతో తయారుచేసిన వాటిలో నాటే మొక్కల వేర్లను శుద్ధి చేయడం వల్ల పంటకు చీడపీడలు,తెగుళ్లు వ్యాపించకుండా ఉండేందుకు రక్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మాధవి,ప్రవీణ్‌తో పాటు రైతులు ఉన్నారు.

తూప్రాన్ డివిజన్ రిపోర్టర్ల ఫోన్‌నంబర్లు

1. తూప్రాన్ - 9985099418
2. రామాయంపేట - 9440020503
3. చేగుంట - 7730058500
4. వెల్దుర్తి - 9908558556
5. రామాయంపేటరూరల్ - 9440952406
6. మనోహరాబాద్ - 9010734002

ఏఎన్‌ఎంకు సావిత్రిబాయిపూలే అవార్డు



ఏఎన్‌ఎం అనురాధను సన్మానిస్తున్న దృశ్యం

చేగుంట: చేగుంట మండలం చందాయిపేట పీహెచ్‌సీ సబ్ సెంటర్‌లో ఏఎన్‌ఎంగా పనిచేస్తున్న అనురాధకు సావి త్రిబాయిపూలే అవార్డు వచ్చింది. సావిత్రిబాయిపూలే 187 వ జయంతిని పురస్కరించుకొని, వరంగల్ జిల్లా హన్మకొం డలో జరిగిన జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో సావిత్రిబాయిపూలే ప్రజాసంక్షేమ సంఘం వ్యవ స్థాపక జాతీయ అధ్యక్షుడు యేపూరి వెంకటేశ్వర్‌రావు,జన రల్ సెక్రటరీ మరికంటి వాసుదాస్,తెలంగాణ రాష్ట్రఅధ్యక్షు డు జంపాల కృష్ణమూర్తి చేతుల మీదుగా ప్రశంసాపత్రంతో పాటు అవార్డును అందుకున్నారు. తమ సేవలను గుర్తిం చి అవార్డును,ప్రశంసాపత్రం అందజేసిన సావిత్రిబాయిపూలే ప్రజాసంక్షేమం వారికి అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలను తెలి యజేశారు.

నిరుపేదలను ఆదుకుందాం

రామాయంపేట: ఆర్థికంగా ఉన్నవారు, ఆర్థికంగా లేని నిరుపే దలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రామాయం పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం పోలీ స్‌స్టేషన్ ఎదుట ఏర్పాటుచేసిన మానవత్వపు గోడ వద్ద నిరుపేద లకు బట్టలను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లా డారు. హైదరాబాద్‌లో ఉన్న కొంతమంది తన మిత్రుల ద్వారా మానవత్వపు గోడ వివరాలను తెలుపడం జరిగిందన్నారు. ఆర్థి కంగా ఉన్న తనమిత్రులు వారు వాడుకోని వదిలిపెట్టిన వస్తువు లను రామాయంపేటకు తీసుకురావడం జరిగిందన్నారు. పదుల సంఖ్యలో బట్టలను తెచ్చి మానవత్వపు గోడకు చేర్చడం జరిగింద న్నారు. రామాయంపేటలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా ఎక్కు డైనా ఉన్న వారందరూ తమ వస్తువులను మానవత్వపు గోడలో పెట్టాలన్నారు. విలువైన వస్తు సామగ్రి కొంతమంది వ్యక్తులు కుటుంబాలు అవసరం లేని ప్రదేశాల్లో వదిలిపెట్టడం జరుగుతుందని అలాంటి వాటిని తాము ఏర్పాటు చేసిన వాటిలో పెట్టాలన్నారు. నిరుపేదలకు కావా ల్సిన వస్తువులు మానవత్వపు గోడలో ఉంటా యని వాటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎస్ఐలు నాగార్జునగౌడ్,మహేందర్‌లతో పాటు కానిస్టేబుల్‌లు ఉన్నారు.



మహిళకు బట్టలు అందజేస్తున్న సీఐ వెంకటరెడ్డి



మానవత్వపు గోడలో బట్టలను చూసుకుంటున్న నిరుపేదలు

ఎరువుల నమూనాల సేకరణ



రైతు ఆగ్రోస్‌లో తనిఖీలు చేస్తున్న వ్యవసాయాధికారులు

వెల్దుర్తి: ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎరువుల దుకాణాల్లో తనిఖీలు చేసి నమూనాలను సేకరిస్తున్నట్లు మండల వ్యవసా యాధికారి రాజనారాయణ అన్నారు. గురువారం వెల్దుర్తిలోని రైతు ఆగ్రోస్, సహకార సంఘంతో పాటు ప్రైవేటు లైసెన్సులు కలిగిన ఎరువులు, విత్తనాల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించా రు. యూరియా,నత్రజని,పొటాష్‌ల నమూనాలను సేకరించి ఫర్టిలైజర్ కోడింగ్ సెంటర్‌కు తరలించనున్నామన్నారు. రైతులు కూడా లైసెన్సు కలిగిన దుకాణాల్లో నుంచి ఎరువులను కొను గోలు చేయాలని, కొనుగోలు సమయంలో రశీదులను తీసుకో వాలన్నారు. ఈ తనిఖీలో ఏఈవోలు అజహర్, శ్రీనివాస్‌లు ఉన్నారు.

వందశాతం ఇంటి పన్ను వసూలు

రామాయంపేట రూరల్: పర్వతాపూర్‌లో వందశాతం ఇంటి పన్ను వసూలు అయినట్లు సర్పంచ్ చెప్యాలస్వామి, పంచా యతీ కార్యదర్శి రాములు తెలిపారు. గ్రామంలో ప్రతి సంవత్సరం రూ. 27 వేలు వసూలు చేయాల్సి ఉంటుందని అన్నారు. కాగా ఈ ఏడాది సర్పంచ్ స్వామి ప్రత్యేక చొరు వతో గ్రామస్తులంతా ముందుకు వచ్చి ఏక కాలంలో ఇంటి పన్నును కట్టడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి తెలి పారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ స్వామి అన్నారు.

స్వైపింగ్ మిషన్ ద్వారానే ఎరువులు



ఎరువులను అందజేస్తున్న చైర్మన్ తౌర్యానాయక్

చేగుంట: స్వైపింగ్ మిషన్‌ద్వారానే ఇక నుంచి ఎరువులు, విత్తనాలను పొందవచ్చని నార్సింగి సొసైటీ చైర్మన్ తౌర్యానా యక్ పేర్కొన్నారు. నార్సింగిలోని సొసైటీ కార్యాలయం వద్ద స్వై పింగ్ యంత్రం ద్వారా గురువారం రైతులకు ఎరువులను అం దజేశారు.తౌర్యానాయక్ మాట్లాడుతూ ఎరు వులను విత్త నాలను ఇవ్వడం ద్వారా ఏలాంటి మోసాలు ఉండవని, జిల్లా అధికారుల అదేశాల మేరకు ఇక నుంచి స్వైపింగ్ యంత్రం ద్వా రానే లావాదేవీలు జరుగుతాయని తౌర్యానాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీవో నర్సింహులు, మేనేజర్ శ్రీధర్, సూప ర్‌వైజర్ రమేశ్,స్వప్నతో పాటు రైతులు పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిది



అన్నం వడ్డిస్తున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి

రామాయంపేట: రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళా శాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం దాతలు చేసిన సహాయం మరువలేనిదని ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి పేర్కొ న్నారు. గురువారం కళాశాలలో విద్యార్థులకు అన్నం వడ్డించి విలే కరులతో మాట్లాడారు. కొంత మంది వ్యాపారులు, ఉద్యోగులు తన మానవత్వాన్ని చాటుకొని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం తమవంతు సహాయం చేయడం మంచి పరిణామమన్నా రు. కళాశాలలో రోజుకు 200 పైన విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనాన్ని పెడుతున్నామని అన్నారు. ప్రిన్సిపాల్ సత్యనారాయ ణరెడ్డి వెంట లెక్చరర్లు మల్లేశం,బాల ప్రకాశ్,బాబురావు, అరుణ, మాధవి తదితరులున్నారు.

ఘన్‌పూర్‌లో ఎస్ఐ పల్లెనిద్ర

తూప్రాన్, నమస్తేతెలంగాణ: ఘన్‌పూర్‌లో ఎస్ఐ-2 మురళీ బుధ వారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలతో కలిసి మాట్లాడారు. ఘర్షణలు చోటు చేసుకోకుండా చూడాలని సూచించారు. చట్టాలపై అవగాహన కల్గిం ఉండాల న్నారు. స్నేహభావం కల్గి ఉంటె సమస్యలు తలెత్తవని అన్నారు. గ్రామంలో చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం అభినందనీయ మని యువకులనుద్దేశించి మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలు

మనోహరాబాద్: రోడ్డు ప్ర మాదంలో పలువురికి స్వల్పగాయా లైన సంఘటన మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో గురు వారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం... ఆదిలాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు ప్రయాణికులతో వెళ్తుం ది. కాగా మార్గమధ్యలో కాళ్లకల్‌కు చేరుకోగానే బస్సు ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా బ్రేకు వెయ్యడంతో దానికి బస్సు వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.

కాళ్లకల్‌లో గ్రామసభ



మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి సంతోశ్

మనోహరాబాద్: మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో గురు వారం గ్రామసభను నిర్వహించారు. సర్పంచ్ మంజుల అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ, డ్రైనేజీ, సీసీ రోడ్డు తదితర అంశాలపై చర్చించారు. కాగా విద్యుత్ సమస్య ఎదురైనప్పుడు విద్యుత్ ఏఈకి ఫిర్యాదు చేస్తే స్పందించడం లేదని గ్రామస్తులు సభలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోశ్, ఉప సర్పంచ్ రవి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం సాయం వల్లే నిరంతర విద్యుత్

రామాయంపేట : విద్యుత్ సరఫరాకు కేంద్ర ప్రభుత్వం అత్య వసర సహాయం కింద భారీగా నిధులను అందజేయడం జరి గిందని రామాయంపేట భారతీయ జనతాపార్టీ శాఖ మండల అధ్యక్షుడు బక్కయ్యగారి నర్సింహులు పేర్కొన్నారు. గురు వారం విలేకరులతో మాట్లాడారు. నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పాటుతో 80శాతం విద్యుత్ సమస్యలు తీరాయన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 35వేల గ్రామాలకు విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో ప్రధాన కార్యదర్శి శివరాములు, కరుణాకర్‌రావు, మహేశ్,శంకర్‌గౌడ్,మోబీన్ తదితరులున్నారు.

మార్మోగిన అయ్యప్ప భజనలు



పూలతో ఊరేగిస్తూ



పూజలు చేస్తున్న స్వాములు

రామాయంపేట: నిజాంపేటలోని నస్కల్‌లో అయ్యప్ప మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. గురువారం గ్రామానికి చెందిన గురుస్వామి రామాయంపేట పీఏసీఎస్ చైర్మన్ దేశెట్టి లింగం పడిపూజా కార్యక్రమాన్ని చేపట్టారు. గురుస్వామి బీమయ్య నేతృత్వంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వాహకు లు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

చేగుంట: నేడు చేగుంట మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో అనిల్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అల్లిరమ అధ్యక్షతన ఉదయం చేగుంట మండలపరిషత్తు కార్యాలయంలో ఉద యం11గంటలకు నిర్వహించే సమావేశానికి వివిధ గ్రామా లకు చెందిన సర్పంచులు ,ఎంపీటీసీలు,వివిధ శాఖలకు చెందిన అధికారులు సకాలంలో పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ఒకటో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

■ ఇంటింటికీ చెత్త బుట్టల పంపిణీలో కౌన్సిలర్ అనిల్‌కుమార్

మెదక్ మున్సిపాలిటీ: మున్సిపాలిటీలో 1వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆ వార్డు కౌన్సిలర్ తిమ్మన్నగారి అనిల్‌కుమార్ అన్నారు. గురువారం ఒకటో వార్డు పరిధిలోని ఎంఐజీ, విద్యుత్, ఆర్టీసీ, హౌసింగ్ బోర్డు కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ కౌన్సిలర్ అనిల్ కుమార్ చెత్త బుట్టలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ చెత్త బుట్టలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ప్రజలు మున్సిపాలిటీ వారికి అందజేయాలని సూచించారు. ఇప్పటికే ఒకటో వార్డును స్వచ్ఛ తెలంగాణ, స్వచ్ఛ భారత్‌లో అవార్డు దక్కిందని దీనిని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో కూడా మొదటి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామమని చెప్పారు. ఒకటో వార్డు అభివృద్ధి కోసం డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్‌లు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డు అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డు అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.


హౌసింగ్ బోర్డులో ఇంటింటికీ చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ అనిల్‌కుమార్

సమగ్ర ఆరోగ్య సర్వేకు సహకరించాలి

చిన్నశంకరంపేటః ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఆరోగ్య సర్వేకు గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎంపీపీ కర్రె కృపావతి సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్, మదుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణ, నియంత్రణ కార్యక్రమంపై సర్పంచ్‌లకు, ఏఎన్‌ఎంలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ వ్యాధులు రాకముందే నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు నిర్వహించే ఆరోగ్య సమగ్ర సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాల, సర్పంచ్‌లు మైనంపల్లి రంగారావు, చిలుక నాగరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద, మండలంలోని వివిధ గ్రామాల ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ కృపావతి

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్

పెద్దశంకరంపేట : విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే దేశభక్తిని, సేవాభావాన్ని పెంపొందించేందుకు ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు ఉపయోగపడుతాయని ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అవినాష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన కళాశాలలోని విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ జాతీయ శిబిరానికి బయలు దేరిన వాహనాన్ని ఆయన ప్రారంభించారు. మొదటి యూనిట్ మండలపరిధిలోని బుజ్రాన్‌పల్లి, రెండవ యూనిట్ టెంకటిగ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు వారం రోజులు పాటు నిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు కోనం అనితా విఠల్, రాములు, యూనిట్ కోఆర్డినేటర్లు శ్రీశైలం ,ప్రభాకర్, అధ్యాపక బృందం మల్లేశం, నాగరాజు, అజ్మీరారాజు, అనంతరాజశర్మ, మహేశ్‌శర్మ, తదితరులున్నారు.



13న గోదాదేవి కల్యాణం

వర్గల్: నాచగిరి దేవస్థాన పాలక మండలి సమావేశం గురువారం ఉదయం సమావేశ మందిరంలో చైర్మన్ కొట్టాల యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఈనెల 13న నిర్వహించిన గోదాదేవి రంగనాయకల కల్యాణోత్సవంతో పాటు రాబోయే బ్రహ్మోత్సవాల ఏర్పాటుపై సభ్యులు సుదీర్ఘ చర్చలు చేపట్టారు. అలాగే నాచగిరి దేవస్థాన ఆదాయం, ఖర్చుల, తదితర అంశాలపై చర్చించారు. నాచగిరికి వచ్చే భక్తుల కోసం ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఆలయంలో చేపట్టబోయే వివిధ నిర్మాణాలపై కమిటీ సభ్యుల సూచనల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు చైర్మన్ కొట్టాల యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు రాములుగౌడ్, చంద్రారెడ్డి, వెంకటేశం గుప్తా, పడిగెరాజు, శ్రీధర్, పాల్గొన్నారు.

రేపు ఉద్యోగ మేళా

సంగారెడ్డి చౌరస్తా: గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు కంపెనీలలో పని చేసేందుకు 6న ఉదయం 10 గంటలకు స్థానిక బైపాస్ రోడ్డులోని పాత డీఆర్డీఏ కార్యాలయ ఆవరణలో ఉద్యోగ మేళ నిర్వహించనున్నట్టు డీఆర్డీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో క్లిక్క టూ క్లీనిక్ సంస్థలోని 200 ఖాళీలకు గాను హైదరాబాద్‌లో పని చేసేందుకు 18 నుంచి 28 సంవత్సరాల గల వారు అర్హులన్నారు. ఏఎన్‌ఎం, ఎంపీహెచ్‌డబ్ల్యూ, జీఎన్‌ఎం, బీఎస్‌సీ నర్సింగ్ చదివి ఉండాలన్నారు. సదాశివపేటలోని నిపున్ సర్వీసెస్‌లో పని చేసేందుకు 40 ఖాళీలకు గాను 35 ఏళ్ల లోపు వారు హౌజ్ కీపింగ్‌కు ఏడోతరగతి, హెల్పర్లుగా పదోతరగతి. ఫిట్టర్స్, ఫోర్క్ లిఫ్ట్ డ్రైవర్స్, ఎలక్ట్రిషియన్‌ల కోసం ఐటీఐతో పాటు రెండేళ్ల అప్రెంటీస్ అనుభవం ఉండాలన్నారు. పూర్తి ధ్రువ పత్రాలు, ఫొటోలతో హాజరుకావాలన్నారు. 9000 258266 సంప్రదించాలన్నారు.

వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం ఉద్యమం

మెదక్ మున్సిపాలిటీ: వికలాంగుల హక్కుల సాధన కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఎన్‌పీఆర్డీ జిల్లా గౌరవ అధ్యక్షుడు బస్వరాజ్ అన్నారు. గురువారం హెలెన్ కెల్లర్ 209 జయంతిని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

మరుగుదొడ్లను వినియోగించుకోవాలి


గ్రామసభను నిర్వహిస్తున్న అధికారులు

చిన్నశంకరంపేట: నిర్మించుకున్న మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సర్పంచ్ మైనంపల్లి రంగారావు సూచించారు. గురువారం మండల పరిధిలోని కొర్విపల్లిలో సర్పంచ్ రంగారావు అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవసరమైన చోట మురుగు కాలువలు, సీసీ రోడ్లను నిర్మించుకోవాలని తీర్మానించారు. అనంతరం సర్పంచ్ రంగారావు మాట్లాడుతూ నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోకుంటే ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిలిపివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుంకరి నాగభూషణం, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చౌట్లపల్లిలో స్వచ్ఛ భారత్


దేవాలయం ఎదుట శుభ్రం చేస్తున్న యువకులు

హవేళిఘణపూర్: హవేళిఘణపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చౌట్లపల్లి గ్రామంలో గురువారం రోజు గ్రామ యువకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో ఉన్న గంగమ్మ దేవాలయం ఎదుట పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు అంజి, నాగరాజు, గణేశ్, లక్ష్మణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా బాలికలకు రగ్గుల పంపిణీ


బాలికలకు రగ్గులను అందజేస్తున్న ఎంఈవో

రేగోడ్: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో గురువారం రగ్గులను పంపిణీ చేశారు. స్థానిక ఎంఈవో అశోక్‌కుమార్ 200 మంది బాలికలకు రగ్గులను అందజేశారు.

నిత్యావసర వస్తువులు అందజేత

మెదక్, నమస్తే తెలంగాణ: హవేళిఘణపూర్ మండలం రాజ్‌పేట గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాద బాధితులకు గురువారం లయన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి రవవీందర్ నిత్యవసర వస్తువులు,వంట పాత్రలు అందజేశారు. ఆయన వెంట వాసవీ క్లబ్ బాధ్యులు కొవ్వూరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణలు ఉన్నారు.

7వ తేదీన హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగుల దశాబ్ది ఉత్సవాలు

మెదక్, నమస్తే తెలంగాణ: తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం దశాబ్ది ఉత్సవాలు 7వ తేదీన హైదరాబాద్‌లోని తెలుగు లలిత తోరణంలో జరుగనుందని, ఈ ఉత్సవాలకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్ళనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు హరిచారి గురువారం విలేకరులకు తెలిపారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : అనుకున్న పనులు సమయానికి పూర్తి కాకపోవటం లేదా అనుకోని అడ్డంకులు రావటం వలన మానసికంగా చికాకుకు, కలతకు లోనవుతారు. మీ స్నేహితుల కారణంగా సమస్య కొంత తగ్గుతుంది. మీ పిల్లల ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. ఆర్థిక సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

వృషభం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకుని అవమానం పాలవకండి.

మిథునం మీ మనసు, ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనాలోచిత నిర్ణయాల కారణంగా ఆత్మీయులతో వివాదాలు ఏర్పడటం కానీ, వారి కోపానికి గురవటం కానీ జరగవచ్చు. ఉద్యోగం , పని విషయంలో నిర్లక్ష్యం చేయకండి. మీ బంధువులలో ఒకరి నుంచి అనుకోని సాయాన్ని పొందుతారు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థిక విషయాలు పెద్దగా అనుకూలించవు.

కర్కాటకం : ఇతరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండటం మంచిది. మీ మాటతీరు కానీ, వ్యవహార శైలికానీ ఎదుటివారిని ఇబ్బంది పెట్టే అవకాశముంది. వివాదాల్లో తలదూర్చకండి, దాని కారణంగా మీ ఆత్మీయులు దూరమయ్యే అవకాశముంటుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.

సింహం : మీ స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. మీ జీవితభాగస్వామి మీకు అనుకోని బహుమతి అందించే అవకాశమున్నది. ఉద్యోగ విషయంలో సామాన్యదినం. ఎక్కువసేపు ఇంటిలో ఉండాలని, కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు.

కన్య : ఈ రోజు ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. ఖర్చులు పెరిగే అవకాశముంటుంది. మీ కుటుంబ సభ్యుల కొరకు లేదా విలువైన వస్తువులు కొనుగోలు చేయటం కొరకు ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. మీ మాట కారణంగా ఇబ్బందులు వచ్చే అవకాశముంటుంది.

తుల : ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. అనుకోని విధంగా డబ్బురావటం కానీ, లేదా మిత్రులు, బంధువుల ద్వారా ఆర్థిక సహాయం అందటం కానీ జరుగుతుంది. మీరు తలపెట్టిన పనులు సులువుగా పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగంలో కానీ వ్యాపారంలో కానీ అనుకోని శుభపరిణామాలుంటాయి.

వృశ్చికం : మీ వ్యాపార లేదా ఉద్యోగ సంబంధ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి. అలాగే విదేశీయానం గురించి కానీ, ఉద్యోగంలో మార్పు గురించి కానీ మీరు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్థి సంబంధ వ్యవహారాలకు, పై అధికారులను కలవటానికి అనుకూల దినం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది.

ధనుస్సు : దూరప్రదేశం నుంచి వచ్చిన మిత్రులను కానీ, చిన్ననాటి మిత్రులను కానీ కలుసుకుంటారు. అలాగే విదేశీయానానికి సంబంధించి ఒక ముఖ్యసమాచారాన్ని అందుకుంటారు. పని ఒత్తిడి కారణంగా అలసటకు గరవుతారు. అనుకోని ఖర్చులు అవుతాయి. ఆధ్యాత్మిక క్షేత్రదర్శనం చేసుకుంటారు.

మకరం : చేపట్టిన పనుల్లో అనుకోని ఆటంకాలు ఎదురవుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. మానసికంగా ఒత్తిడికి లోనవుతారు. మాట విషయంలో జాగ్రత్త అవసరం. అపార్థాల కారణంగా బంధువులతో వివాదాలు ఏర్పడతాయి. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మీ పిల్లల గురించి శుభవార్త వింటారు.

కుంభం : ఈ రోజు మీ వృత్తికి సంబంధించిన ఒప్పందాలు పూర్తి చేస్తారు. కొత్త ప్రాజెక్టులు కాంటాక్టులు పూర్తి చేస్తారు. మీ వ్యాపార భాగస్వామితో వ్యవహారం చేసేటప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర అపోహలకు తావివ్వకండి. మీ జీవిత భాగస్వామి ఆరోగ్య విషయంలో అనుకూల ఫలితాలు ఏర్పడతాయి.

మీనం : ఈ రోజు మీరు చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. ఆవేశానికి, అత్యుత్సాహానికి పోకుండా పనులు పూర్తి చేయండి. మీ పై అధికారులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్త అవసరం. మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. బ్యాంకు లేదా వ్యక్తుల నుంచి రావలసిన ఆర్థిక సహాయం అందుతుంది.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

శరవేగంగా రైల్వేలైన్ పనులు

- భూ నిర్వాసితులతో సమావేశమవుతున్న రెవెన్యూ అధికారులు
- 165 ఎకరాలకు గాను 110 ఎకరాల భూసేకరణ పూర్తి



భూసేకరణ కోసం రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో వోజే మధు

తూప్రాన్,నమస్తే తెలంగాణ : మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్ పనులు జోరుగా సాగుతున్నాయి. మొదటి దశ పనుల్లో భాగంగా లైన్‌కు అవసరమైన స్థాయి భూమి కటింగ్ పనులు కొనసాగుతున్నాయి. లైన్ మధ్యలో వచ్చిన ఎత్తైన బండరాళ్లను పగుల కొట్టడం, భూమి తవ్వకం వంటి పనులు జోరుగా సాగుతున్నాయి. మనోహరాబాద్ మండల కేంద్రంలో గల రైల్వేస్టేషన్ నుంచి పాలాట, రామాయిపల్లి తూప్రాన్ మండలం వెంకటాపూర్ అగ్రాహారం, ఘన్‌పూర్ నర్సంపల్లి గ్రామాల మీదుగా వెళ్తున్న రైల్వేలైన్‌కు అవసరమైన భూమి సేకరణ దాదాపుగా పూర్తి కావచ్చింది. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో కలిపి మొత్తం సుమారు 165 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉండగా ఇప్పటికే 110 ఎకరాల భూమిని రైతుల పేరు మీద నుంచి రైల్వే శాఖ మీదుగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసి భూసేకరణ వేగవంతంగా కొనసాగిస్తున్నారు. మిగిలిన మరో 55 ఎకరాల భూమిని కూడా త్వరగా సేకరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అందుకు అవసరమైన రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తూ రైతులను ఒప్పించే పనిలో రెవెన్యూ అధికారులున్నారు. తూప్రాన్ ఆర్డీవో వోజే మధు స్థానిక తహసీల్దార్‌తో కలిసి ఇప్పటికే పలుసార్లు రైతులతో సమావేశమయ్యారు. ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో పలుసార్లు సమావేశాలు చేసిన అధికారులు గ్రామాల్లోకి వెళ్లి రైతులను ఒప్పించే పనిలో ఉన్నారు. రైల్వేలైన్ ఏర్పాటుతో జరిగే లాభాలతో పాటు చేసే పని కూడా సమాజసేవలో భాగమే అనే విషయాన్ని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. లైన్ ఏర్పాటవుతున్న పరధిలో గల భూమిని సర్వే చేసి రైతుల వివరాలు నమోదు చేసుకుంటూ భూనిర్వాసితుల రికార్డులు పరిశీలిస్తున్నారు. దాదాపుగా సేకరణ పూర్తి చేసే పనిలో ఉన్న అధికారులు త్వరగా పూర్తి చేసి రైల్వే శాఖ అధికారులకు అప్పగించాలనే లక్ష్యంతో ఉన్నారు.



రైల్వేలైన్‌లో భాగంగా జరుగుతున్న పనులు..

భూసేకరణపైనే దృష్టంతా ..

మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వేలైన్‌కు అవసరమైన భూసేకరణపై దృష్టి పెట్టాం. త్వరలో పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో కలిపి మొత్తం 165 ఎకరాల భూమి అవసరముందని గుర్తించాం. ఇప్పటికే 110 ఎకరాల భూమి సేకరణ పూర్తి చేశాం. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కూడా పూర్తి చేశాం. మిగిలిన 55 ఎకరాల భూమిని కూడా త్వరలో సేకరించి సంబంధిత శాఖ అధికారులకు అప్పగిస్తాం. త్వరలో పూర్తి స్థాయిలో భూ సేకరణ పూర్తి చేయనున్నాం.

- ఆర్డీవో వోజే మధు, తూప్రాన్

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



వైద్య పరీక్షలను నిర్వహిస్తున్న డా. ప్రభాకర్

మద్దూరు: ప్రజారోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డా. ప్రభాకర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంతో పాటు లద్నూర్ సలాఖపూర్ గ్రామాల్లో ప్రారంభమైన ఎన్‌సీడీ(అసంక్రమిక వ్యాధుల)సమగ్ర ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డా.ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్‌సీడీ కార్యక్రమంలో భాగంగా అసంక్రమిక వ్యాధులైనటువంటి రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులకు సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ఆధారంగా త్వరలో ప్రభుత్వం సంబంధిత వ్యాధుల లక్షణాలు కలిగిన వ్యక్తులను గుర్తించి వారికి ఎన్‌సీడీ కిట్‌లను అందించేందుకు యోచిస్తున్నదన్నారు. అదేవిధంగా పరీక్షల అనంతరం శస్త్రచికిత్స అవసరమైన పక్షంలో వారిని సంబంధిత దవాఖానకు తరలించడం జరుగుతున్నదన్నారు. 30 ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరు గ్రామాల్లో ఈ పరీక్షలను చేయించుకోవాలని కోరారు. మద్దూరు, లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 20 గ్రామాల్లో ఈ నెల 31 వరకు అసంక్రమిక వ్యాధుల సమగ్ర ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే వ్యక్తులు తమ వెంట ఆధార్‌కార్డును తీసుకొని పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ప్రజలకు సంపూర్ణమైన ఆరోగ్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఎన్‌సీడీ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజేందర్, డివిజన్ ఇన్‌చార్జి డా. కొండయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు రాజయ్య, అనాంబిక, ఏఎన్‌ఎంలు శోభ, నిర్మల, జ్యోతి, రత్న, హెల్త్ అసిస్టెంట్ రఘు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి

రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు ఎం.రాజయ్య

మిరుదొడ్డి : విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్యను ఉపాధ్యాయులు అందించాలని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు ఎం.రాజయ్య అన్నారు. గురువారం లక్ష్మీనగర్ గ్రామ పంచాయతీ ఆరెపల్లిలోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయా సబెక్టుల్లో పలు పశ్నలను అడిగి వారి నుంచి జవాబులను రాబట్టారు. విద్యార్థుల నుంచి సరైన జవాబులు రావడంతో సంతోషం వ్యక్తం చేసి, పాఠశాలలో జూన్ నుంచి విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష పత్రాలను, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి ఇతర పాఠశాలలకు ఆదర్శంగా పాఠశాల ఉందన్నారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకుడు మాట్లాడుతూ వార్షిక పరీక్షల్లో విద్యార్థుల నుంచి మంచి ఫలితాలు రాబట్టే విధంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని సూచించారు.

